# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 4 అక్టోబర్ 2025 | 16 పేజీలు







## అంగరంగ వైభవంగా విజయదశమి వేడుకలు

- రంగలీల మైదానంలో 70 అడుగుల రావణ ప్రతిమ దహనం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

2లో





# ఎస్సీ మహిళకే జడ్పీపీఠం..!

- జడ్పీపీఠంపై సీనియర్ నేతల ఆశలు గల్లంతు..!!
- రిజర్వేషన్ల మార్పుతో తారుమారైన నేతల లెక్కలు
- ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీకి దక్కని జడ్పీపీఠం
- జడ్పీ చైర్‌పర్సన్ అభ్యర్థిగా మేకల వరలక్ష్మి అని చర్చ..?
- గ్రామాల్లో రాజుకుంటున్న రాజకీయవేడి

రఘునాథపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త : స్థానికసంస్థల ఎన్నికల్లో కీలకమైన రిజర్వేన్లు ఖరారు అయ్యాయి. జిల్లా పరిషత్ చైర్మెన్ పదవి ఈసారి ఎస్సీమహిళను వరించింది. దీంతో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. జిల్లా సమీకరణాలు చూస్తే జనగాం జిల్లాలోని స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలోని చిలుపూర్ ఎస్సీజనరల్, లింగాలఘనపూర్ ఎస్సీమహిళా, అలాగే జనగామ నియోజకవర్గంలో జనగామ ఎస్సీజనరల్.... జనరల్ మహిళలు, ఎవరైనా ఈ స్థానానికి పోటీపడే అవకాశం ఉంది. గతంలో ఈ స్థానం జనరల్ మహిళకు రిజర్వు అయ్యింది. అలాగే జిల్లాలో 12జడ్పీటిసి స్థానాల్లో బిసీ మహిళకు రెండుస్థానాలు, బీసీ జనరల్‌కు మూడుస్థానాలు కేటాయించగా, ఎస్సీమహిళకు ఒకస్థానం, ఎస్సీ జనరల్‌కు రెండుస్థానాలు కేటాయించారు. అదేవిధంగా ఎస్టీ మహిళకు ఒకస్థానం, ఎస్‌టీ జనరల్‌కు ఒకస్థానం కేటాయించగా, జనరల్ మహిళకు ఒకస్థానం, జనరల్ స్థానానికి ఒకస్థానం రిజర్వు ఆయ్యాయి.

2లో

## నర్సంపేటలో సీఐ సమక్షంలో జంతుబలి

- సీఐ తీరుపట్ల అధికారుల సీరియస్

2లో

## పల్లెల్లో ఊపందుకున్న ఎన్నికల సందడి

- షెడ్యూల్ విడుదలతో ఆశావాహుల హడావుడి
- టికెట్ల కోసం ముమ్మర యత్నాలు
- ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఆశావహులు

పరకాల ప్రభాత వార్త : పంచాయతీ షెడ్యూల్ ప్రకటనతో గ్రామాల్లో ఎన్నికల వేడి రాజుకుంది. గ్రామాల్లో ఆశావహులు నేతల చుట్టూ ప్రదక్షిణ లు చేస్తున్నారు. గ్రామాల్లో తమ సామాజిక వర్గం బలం ఎక్కువ ఉందని, తనకే మద్దతు పలకాలని ఆశావహులు ప్రధాన పార్టీల చుట్టూ తిరుగుతు న్నారు. ప్రభుత్వ పథకాలే తమను గెలిపిస్తాయని కాంగ్రెస్ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క తమకు గల అన్ని అవకాశాలను ఒడ్డి ప్రాదేశిక ఎన్నికల్లో తమ ప్రాబల్యం కొనసాగించేందుకు అన్ని శక్తులను ఉపయోగిస్తున్నారు.




2లో

## ఆ సీటు ఎవరికీ దక్కేనో..

- మహబూబాబాద్ జడ్పి చైర్మన్ జనరల్ కావడంతో నేతల్లో పోటీ

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాత వార్త : ఎట్టకేలకు మోగిన స్థానిక ఎన్నికల నగారా లో మహబూబాబాద్ గిరిజన ప్రాంతంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎవరికీ దక్కనుందో అని ప్రజలు ఇప్పటికే చర్చలు మొదలు పెట్టారు జిల్లాలోకి 18 మండలాల్లో కేవలం గంగారాం ఏజెన్సీ ప్రాంతం జనరల్ కావడంతో నేతలు బరిలో దిగడానికి సిద్ధమవుతున్నారు. మహబూబాబాద్ జిల్లా పరిషత్ ఏర్పడిన మొదటిసారి మహిళ ఎస్టీ రిజర్వ్ కావడంతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రత్యేక దృష్టితో తన సమీప బంధువు భిందు ను ఏజెన్సీ మండలమైన బయ్యారం నుంచి గెలిపించి జడ్పి చైర్మన్ గా కుర్చిలో కూర్చోబెట్టారు, ఇప్పుడు మరో ఏజెన్సీ మండలమైన గంగారాం నుంచి ఎన్నికైన వారికీ చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉండటం విశేషం.



- గంగారాం చుట్టూ తిరుగుతున్న రాజకీయాలు
- ఏజెన్సీ మండలంపై రాష్ట్ర నేతల కన్ను...
- ఇప్పటికే పలువురు నేతలు బరిలో ఉంటారని ఊహాగానాలు
- అందుకు అనుగుణంగా నేతలు కూడా సమాలోచనలు

## ఎస్సీ మహిళకే జడ్పీపీఠం..!

**–జడ్పీపీఠంపై సీనియర్ నేతల ఆశలు గల్లంతు..!!**

**– ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీకి దక్కని జడ్పీపీఠం**

**–జడ్పీ చైర్‌పర్సన్ అభ్యర్థిగా మేకల వరలక్ష్మీ అని చర్చ..?**

**రఘునాథపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త :** స్థానికసంస్థల ఎన్నికల్లో కీలకమైన రిజర్వేన్లు ఖరారు అయ్యాయి. జిల్లా పరిషత్ చైర్మెన్ పదవి ఈసారి ఎస్సీ మహిళను వరించింది. దీంతో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. జిల్లా సమీకరణాలు చూస్తే జనగాం జిల్లాలోని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలోని చిలుపూర్ ఎస్సీ జనరల్, లింగాలఘనపూర్ ఎస్సీ మహిళా, అలాగే జనగామ నియోజకవర్గంలో జనగామ ఎస్సీ జనరల్.... జనరల్ మహిళలు, ఎవరైనా ఈ స్థానానికి పోటీపడే అవకాశం ఉంది. గతంలో ఈ స్థానం జనరల్ మహిళకు రిజర్వు అయ్యింది. అలాగే జిల్లాలో 12జడ్పీటిసి స్థానాల్లో బీసీ మహిళకు రెండుస్థానాలు, బీసీ జనరల్‌కు మూడుస్థానాలు కేటాయించగా, ఎస్సీ మహిళకు ఒకస్థానం, ఎస్సీ జనరల్‌కు రెండుస్థానాలు కేటాయించారు. అదేవిధంగా ఎస్టీ మహిళకు ఒకస్థానం, ఎస్టీ జనరల్‌కు ఒకస్థానం కేటాయించగా, జనరల్ మహిళకు ఒకస్థానం, జనరల్ స్థానానికి ఒకస్థానం రిజర్వు ఆయ్యాయి. అయితే స్టేషన్ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఒక్కస్థానం కూడ జనరల్‌కు దక్కలేదు. అయితే నియోజకవర్గం నుండి జడ్పీ చైర్మెన్ పదవికి పోటీ పడేవారు లేకపోవడంతో స్టేషన్ఘన్పూర్, జనగామ నియోజ కవర్గాలకే జడ్పీపీఠం దక్కుతుందని రాజకీయ వేత్తలు భావిస్తున్నారు. జడ్పీపీఠం ఊహించని విధంగా ఎస్సీ మహిళ రిజర్వు కావడంతో జడ్పీ చైర్మెన్ పీఠంకోసం ఇప్పటి నుంచే కసరత్తులు ప్రారంభం అయ్యాయి. అధికార కాంగ్రెస్‌పార్టీతో పాటు బీఆర్ఎస్, బీజేపిలలో ఎస్సీ మహిళ నేతలు, ముఖ్య నేతలు జడ్పీ పీఠంపై కన్నేశారు. తమకు అనుకూలంగా ఉన్న మండలాల్లో రిజర్వేషన్లకు అనుగుణంగా ఇప్పటి నుంచే మంతనాలు జరుపుతున్నారు. జిల్లాలో రిజర్వు అయినా , జనరల్ స్థానాల్లోకూడా పోటీచేసి గెలిచిన ఎస్సీ మహిళాలు అభ్యర్థులు చైర్మెన్‌గా ఎన్నికయ్యే అవకాశం ఉండడంతో ఇప్పటి నుండి ప్రయత్నాలు చేస్తున్నారు. అన్నిపార్టీలలో సినియర్ నాయకులు తమ సతీమణి కానీ బంధువులను గాని పోటీలో నిలిపేందుకు సన్నహాలు చేస్తున్నారు. తమ జడ్పీటీసి నియోజకవర్గాల పరిధిలో రిజర్వేషన్లు మారిన కారణంగా ప్రస్తుతం తమ రాజకీయ భవిష్యత్తుపై ఆందోళనకు గురవుతున్నారు. ఇలా స్థానిక సంస్థల్లో అన్ని స్థాయిలా నేతలు సతమతమవుతున్నారు. రిజర్వేషన్లు పూర్తి కావడం ఎన్నికల షేడ్యుల్ రావడంతో గ్రామాల్లో రాజకీయ వేడి ప్రారంభమైంది.అధికార కాంగ్రెస్ పార్టీలోనూఅధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలకు సైతం మారినా రిజర్వేషన్ల వ్యవహారం మింగుడు పడడంలేదు. తామొకటి తలిస్తే దైవం ఒకటి తలచిందన్న భావనతో ఆయా పదవులపై ఆశలు పెట్టుకున్న నేతలు నిట్టూరుస్తున్నారు. ఈసారి ఎలాగైన జడ్పీ చైర్మెన్ పదవి కైవసం చేసుకోవాలని భావిస్తున్న అధికార కాంగ్రెస్‌పార్టీ రిజర్వేషన్లపై మల్లాగుల్లలు పడుతుంది

**–జడ్పీ చైర్‌పర్సన్ అభ్యర్థిగా మేకల వరలక్ష్మీ..?**

ఉమ్మడి వరంగల్ జిల్లా ఉన్నప్పటి నుండి, జనగామ జిల్లా అయిన తర్వాత కూడా ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ జడ్పీపీఠం దక్కించుకోలేదు. దీంతో ఈసారి ఎలాగైనా తప్పనిసరిగా జిల్లా పరిషత్‌పై తమ పాగావేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టుతో ఉంది. అంతే కాకుండా వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి కావడంతో రాష్ట్రంలో నాయకులందరి దృష్టి జనగామ జిల్లాపైనే ఉంటుంది. అయితే జడ్పీ చైర్మెన్ అభ్యర్థిగా పార్టీ ఎవ్వరిని ప్రకటించకపోయినా చిల్పూరు, జనగామ స్థానాలు ఎస్సీ జనరల్ కేటాయించడంతో వీటితోపాటు లింగాలఘనపూర్ ఎస్సీ మహిళలతో అందరి దృష్టి ఈ మండలంపై పడింది. ఈ మూడు స్థానాల్లో గెలిచిన వారు ఎవరైన జడ్పీ చైర్మెన్ కావచ్చనే ఊహగానాలు వినిపిస్తున్నాయి. అయితే చిల్పూర్ నుండి పోటీచేసే అవకాశం ఉందని, అలాగే లింగాలఘనపూర్ నుండి మేకల వరలక్ష్మీ పోటీచేసే అవకాశం ఉన్నట్లు రాజకీయ నాయకులు పేర్కొంటున్నారు. అయితే స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గానికి చెందిన లింగాలఘనపూర్‌కే జడ్పీ చైర్మెన్ స్థానం దక్కుతుందని పలువురు బావిస్తున్నారు. అయితే ఇక్కడి నుండి పోటీ చేసే మేకల వరలక్ష్మీ జడ్పీచైర్మెన్ కావచ్చని పలువురు భావిస్తున్నారు. దాదావు జడ్పీ చైర్మెన్‌గా మేకల వరలక్ష్మీ అయినట్లేనని రాజకీయ వేశ్లేషకులు భావిస్తున్నారు. మేకల వరలక్ష్మీ రఘునాథపల్లి ఎంపిపిగా పనిచేయడంతో పాటు నియోజకవర్గంలో మంచిపేరు. పలుకుబడి ఉందని పలువురు పేర్కొంటున్నారు.

**– మూడు మండలాలపై ఫోకస్..:**

చిల్పూరు, జనగామ మండలాలు ఎస్సీ జనరల్, లింగాలఘణపురం ఎస్సీ మహిళకు రిజర్వు కావడంతో మూడు మండలాలనుంచి దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళలు జెడ్పీటీసీ ఎన్నికలబరిలోకి దిగి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ మూడు మండలాల పరిధిలో జెడ్పీటీసీ టికెట్ పొందిన అభ్యర్థులు జడ్పీ చైర్మన్‌రేసులో కీలకపాత్ర పోషించే అవకాశం ఉంది. దీంతో రెండు పార్టీల్లోనూ టికెట్‌కోసం నువ్వానేనా అన్నట్లు పోటీ నెలకొంది. కాగా, బచ్చన్న పేట మండలం జనరల్ కేటగిరీ, కొడకండ్ల మండలం జనరల్ మహిళ కేటగిరీగా రిజర్వ్ కావడంతో అక్కడ సైతం దళితవర్గానికి చెందిన పలువురు నాయకులు కన్నేసినట్లు సమాచారం.

## ఆ సీటు ఎవరికీ దక్కేనో ....

**మహబూబాబాద్ ,ప్రతినిధి ,ప్రభాత వార్త .అక్టోబర్ 03:** ఎట్టకేలకు మోగిన స్థానిక ఎన్నికల నగారా లో మహబూబాబాద్ గిరిజన ప్రాంతంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎవరికీ దక్కనుందో అని ప్రజలు ఇప్పటికే చర్చలు మొదలు పెట్టారు జిల్లాలోకి 18 మండలాల్లో కేవలం గంగారాం ఏజెన్సీ ప్రాంతం జనరల్ కావడంతో నేతలు బరిలో దిగడానికి సిద్ధమవుతున్నారు . మహబూబాబాద్ జిల్లా పరిషత్ ఏర్పడిన మొదటిసారి మహిళ ఎస్టీ రిజర్వ్ కావడంతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రత్యేక దృష్టితో తన సమీప బంధువు బిందు ను ఏజెన్సీ మండలమైన బయ్యారం నుంచి గెలిపించి జడ్పీ చైర్మన్ గా కుర్చిలో కూర్చోబెట్టారు , ఇప్పుడు మరో ఏజెన్సీ మండలమైన గంగారాం నుంచి ఎన్నికైన వారికే చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉండటం విశేషం , అయితే చైర్మన్ జనరల్ కావడం తో ఇతర మండలంలో గెలిచిన నేతలకు అవకాశం వున్నా రాజకీయంగా పలుకుబడి వున్నా నేతలు ప్రభావం చూపించడం ఆనవాయితీ కాబట్టి చైర్మన్ ఖచ్చితం గా రెడ్డి సామాజిక వర్గానికే దక్కే అవకాశం లేకపోలేదు , , జిల్లా రాజకీయల్లో రెడ్డ సామాజిక వర్గం మొదటి నుంచి ఆధిపత్యం చూపిస్తున్నారు ఇక పోతే జిల్లాలోని 18 మండలాల్లో కేవలం గంగారాం మండలం మాత్రమే జనరల్ కు కేటాయించడంతో నేతలు ఏజెన్సీ మండలం చుట్టూ తిరిగే అవకాశం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు , నేతల ప్రజల్లో శ్రీకాంత్ రెడ్డి , నూకల అభినవ్ రెడ్డి పేర్లు చక్కర్లు ... గంగారాం మండలం ఇప్పటికే జనరల్ కావడం తో పలువురు నేతలు పేర్లు వినిపించినప్పటికీ ఇద్దరు నేతల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి వీరే జిల్లా పరిషత్ చైర్మన్ కైవసం చేసుకుంటారని ప్రజలు , రాజకీయ మేధావులు చర్చించుకుంటున్నారు , వెన్నం శ్రీకాంత్ రెడ్డి : మండలంలోని రెడ్యాల గ్రామానికి చెందిన వెన్నం శ్రీకాంత్ రెడ్డి జిల్లా రాజకీయాల్లో పేరు గల నేత కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో బి ఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరి అనేక కార్యక్రమాలను విజయవంతం చేశారు . రెడ్యాల సర్పచ్ గా తనదైన ముద్ర వేశారు , ఇక జిల్లా పై తమ పట్టు సాధించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షా రేసులో వున్నా ఇప్పటి వరకు పదవి వరించలేదు , జిల్లా రాజకీయాల్లో వెన్నం కు ఎలాంటి పదవి దక్కకపోవడం తో అయన ఈసారి ఏకంగా జిల్లా పరిషత్ చైర్మన్ కోసం పావులు కదుపుతున్నట్టు సమాచారం అంతేకాకుండా ఈయన బలం ముఖ్యమంత్రి సమీప బంధువులుగా ఉండటం విశేషం. నూకల అభినవ్ రెడ్డి ఈ పేరు కంటే దివగంత నేత ఈ ప్రాంత రాజకీయాల్లో తన దైన ముద్ర వేసిన నూకల నరేష్ రెడ్డి తనయుడిగా అభినవ్ రెడ్డి పేరు బాగా వినపడుతుంది నరేష్ రెడ్డి నేత గా తన రాజకీయ జీవితంలో ఏనాడూ పదవుల కోసం కాకుండా నిత్యం ప్రజలకోసం పనిచేసిన నాయకుడిగా గుర్తింపు వుంది. నిత్యం ప్రజల మధ్య వున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలో తమ రాజకీయ గురువు కాంగ్రెస్ పార్టీ కురు వృద్ధుడు బంధువు అయినా మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి సలహా మేరకు కాంగ్రెస్ లో చేరి మహబూబాబాద్ ,డోర్నకల్ నియోజకవర్గాల్లో అభ్యర్థులనుఅత్యధిక మెజార్టీతో గెలిపించారు ఇదిలా వుండగా విధి విశాత్తు గత సంవత్సరం అనుకోకుండా నూకల నరేష్ రెడ్డి మృతి చెందడంతో అయన రాజకీయ వారసుడిగా అభినవరెడ్డి ప్రజల ముందుకు వచ్చారు . ఇప్పటికే గత సర్పంచ్ ఎన్నికలో పురుషోత్తమాయగూడెం నుంచి సర్పంచ్ గా ఎన్నికయ్యారు , రాష్ట్రంలోనే పురుషోత్తమాయగూడెం ను రోల్ మోడల్ గా తీర్చి దిద్దారు ,అవేకాకుండా తండ్రి నెలకొల్పిన స్నేహాయుత్ క్లబ్ ద్వారా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమలు నిర్వహిస్తూ తండ్రి ఆశయాలను తీసుకెళ్ల న్నారు ఈ స్థానిక ఎన్నికలో ఏ పదవి దక్కని నరేష్ రెడ్డి వారసునికి జడ్పీటిసి జనరల్ అయినా గంగారాం టికెట్ పై నిలుపోబెట్టి గెలిపించాలని మండల ప్రజలే కాకుండా జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు . అంతేకాకుండా జిల్లా పరిషత్ చైర్మన్ పదవిలో కూర్చోబెట్టాలని ప్రజలు ఆశపడుతున్నన్నట్టు సమాచారం ఇప్పటికే అయన సమీప బంధువు మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర మంత్రులు సహాయ సహకారాలు వుంటాయని ప్రజలు చర్చించుకుంటున్నారు గంగారాం లో టికెట్ అభినవ్ రెడ్డి కి దక్కే ఛాన్స్ ఉందని యూత్ ,ప్రజలు తీవ్ర స్థాయిలో చర్చించుకుంటున్నారు ఏది ఏమైనా ఇంకా కొద్దిరోజులు వేచి చుడావాల్సిందే.

## నర్సంపేటలో సీఐ సమక్షంలో జంతుబలి

**-సీఐ తీరుపట్ల అధికారుల సీరియస్**

**నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** దసరా ఉత్సవాల సందర్భంగా నర్సంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ రఘుపతి రెడ్డి సమక్షంలో జంతుబలి ఘటనపై పలు విమర్శలు వెల్లువత్తుతున్నాయి. అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని హింస చేయకుండా ఉండాలనే నిబంధనతో జంతు సంరక్షణ చట్టం 1960 ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో అనుమతి లేకుండా జంతు బలివేయడం మద్యం విక్రయాలు చట్ట విరుద్ధం, ఇలాంటి సమయంలో ప్రభుత్వంతో పాటు అధికార యంత్రాం గం గాంధీ జయంతి సందర్భంగా జీవ హింస చేయకూడదని ఆదేశించిన^ప్పటికి ఇదే రోజు దసరా అయినందున నర్సంపేటలో జరిగిన కార్యక్రమం లో సీఐ రఘుపతిరెడ్డి చట్టాలను విస్మరించి జంతుబలి చేయించాడు. దీంతో సీఐ తీరును పలువురు విమర్శిస్తున్నారు. ఇట్టి విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సీఐ తీరుపై జిల్లా కలెక్టర్, సీపీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ తక్షణమే విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడంతో స్థానిక ఆర్డీవో ఉమారాణి ఇట్టి విషయమై విచారణ చేసి జిల్లా అధికారులకు నివేదిక పంపినట్లు తెలుస్తోంది. ఏదేమైనప్పటికి సీఐ తీరు పట్ల విమర్శలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే పలు రాజకీయ పార్టీలు మాత్రం బందోబస్తు కోసం వచ్చిన సీఐని బాధ్యున్ని చేయడం సరికాదం టున్నారు.

## పల్లెల్లో ఊపందుకున్న ఎన్నికల సందడి

**షెడ్యూల్ విడుదలతో ఆశావాహుల హడాహుడి**

**టికెట్ల కోసం ముమ్మర యత్నాలు**

**ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఆశావహులు**

**పరకాల ప్రభాత వార్త :** పంచాయతీ షెడ్యూల్ ప్రకటనతో గ్రామాల్లో ఎన్నికల వేడి రాజుకుంది. గ్రామాల్లో ఆశావహులు నేతల చుట్టూ ప్రదక్షి ణ లు చేస్తున్నారు. గ్రామాల్లో తమ సామాజిక వర్గం బలం ఎక్కువ ఉందని, తనకే మద్దతు పలకాలని ఆశావహులు ప్రధాన పార్టీల చుట్టూ తిరుగుతు న్నారు. ప్రభుత్వ పథకాలే తమను గెలిపిస్తాయని కాంగ్రెస్ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క తమకు గల అన్ని అవకాశాలను ఒడ్డి ప్రాదేశిక ఎన్నికల్లో తమ ప్రాబల్యం కొనసాగించేందుకు అన్ని శక్తులను ఉపయోగిస్తున్నారు. ఇక ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ కూడా స్థానిక ఎన్నికలను కీలకంగా భావిస్తోంది. ఈ ఎన్నికల్లో పట్టు సాధిస్తేనే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ గెలుపు సులభమవుతుందని అంచనా వేస్తున్నారు. ఇందుకోసం గెలుపు అవకాశాలు ఉన్న వారినే బరిలో నిలబెట్టాలని యోచిస్తున్నారు. అంతేగాకుండా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటర్లను ఆకర్షించుకోవాలని ప్రయత్నాలు సాగిస్తోంది. అంతేగాకుండా అధికార పార్టీ కాంగ్రెస్‌లో వర్గాలు ఉన్న చోట తమ బలం పెంచుకోవాలని వ్యూహం పన్నుతోంది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలే తమకు శ్రీరామరక్ష అని బిఆర్ఎస్ పార్టీ బరిలోకి దిగుతున్న ఆశావహులు ధీమాను వ్యక్తం చేస్తున్నారు.ఈ దఫా బీజేపీ కూడా తమ అభ్యర్థులను బరిలోకి నిలబెట్టే యోచనలో ఉండటంతో త్రిముఖ పోటీ ఖాయమనిస్తోంది. నిన్న, మొన్నటి వరకు ప్రధాన పార్టీలలో ఎవరికో ఒకరికి ఎంపిటిసి, జడ్పిటిసి పదవులు దక్కేవి. ఈ దఫా త్రిముఖ పోటీతో ఓటర్లలో చీలిక ప్రారంభం కానుంది. మూడు పార్టీలలో నేతలు మహిళల్లో గెలుపు అవకాశాలు, మాటకారితనం ఉన్న వారిని నిలబెట్టే పనిలో బిజీగా ఉన్నారు. ఎంపిటిసి,ఎంపిటిసి పదవులను దక్కించుకునేందుకు అన్ని పార్టీలు వ్యూహ, ప్రతి వ్యూహాలతో ముందుకు వెళ్తున్నారు. గ్రామాల్లో నేతలకు పలుకుబడి, హోదా ఉండటంతో ఆ పదవులను దక్కించుకునేందుకు ఆశావహులు అన్ని వర్గాల వారిని కలుసుకుంటున్నారు. తాము గతంలో చేసిన సేవలకు గుర్తుగా ఈ దఫా తమను గెలిపించాలని అభ్యర్థులు ప్రాధేయపడుతున్నారు. రిజర్వేషన్ ప్రక్రియలో కొంత మందికి పోటీ చేసే అవకాశం దక్కనప్పటికీ వారి మిత్రులు, తమ మాట మీద నిలబడే వ్యక్తులను ఎన్నికల్లో దింపి తాము అధికారం చేజిక్కించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విధంగా గ్రామాల్లో ఎక్కడ చూసిన ఎన్నికల వేడి కన్పిస్తోంది.

### అంగరంగ వైభవంగా

## విజయదశమి వేడుకలు

**రంగలీల మైదానంలో 70 అడుగుల**

**రావణ ప్రతిమ దహనం**

**వరంగల్ బ్యూరో ,2 అక్టోబర్, ప్రభాత వార్త :**

వరంగల్ నగరంలోని ఉర్సు రంగలీలా మైదానంలో గురువారం సాయంత్రం నిర్వహించిన దసరా సంబరాలు అంబరాన్నంటాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా హాజరైన శాసనమండలి ఉపాసభాపతి బండ ప్రకాష్,నగర మేయర్ గుండు సుధారా ణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డిసిపి సలిమాలతో కలసి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ ఆటోమెటిక్ స్విచ్ ఆన్ చేసి , రావణ వధ, దసరా వేడుకలను ప్రారంభించారు.దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, జనరల్ సెక్రెటరీ మేడిది మధుసూదన్, ట్రస్ట్ చైర్మన్ కోటేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పది తలలతో కూడిన 70 అడుగుల రావణ ప్రతిమ దహన ఘట్టం నేత్రపర్వంగా జరిగింది. మిరుమిట్ల గొలుపే వెలుగుల్లో బాణసంచా పేలుళ్లతో ప్రాంగణమంతా మార్మోగింది. అంతకు ముందు కరీంబాద్ రామస్వామి గుడి నుండి సీతారామాంజనేయ, లక్ష్మణుడి విగ్రహాలను రథంపై ప్రతిష్ఠించి వేలాది మంది వెంటరాగా, కోలాటం డప్పు చప్పుళ్ళు, వాయిద్యాలు భజనలు నృత్యాల నడుమ రంగలీల మైదానానికి చేరుకున్నారు. అనంతరం షమీ పూజ, పాలపిట్ట దర్శనం నిర్వహించారు. వేడుకల్లో పేరిణి శివతాండవం, కూచిపూడి నృత్యాలు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, రాణిరుద్రమ్మ, జానపద గేయాలు తెలంగాణ ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యువతి యువకులు కేరింతలు కొడుతూ సంబరాల్లో మునిగితేలారు. చెడుపై విజయం సాధించిన రోజునే ప్రజలు విజయదశమిగా జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తోందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్య లు కొండ సురేఖ అన్నారు. వేడుకలకు ప్రారంభించిన మంత్రి దసరా విశిష్టతను గురించి కులంకశంగా వివరించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పోశాల పద్మ, ముష్కమల్ల అరుణ, జలగం అనిత, స్థానిక ప్రజాప్రతినిధులు, జిడబ్ల్యుఎంసి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

*నేలకొండపల్లి, అక్టోబర్ 3 (ప్రభాతవార్త) :*
దేవీ నవరాత్రి ఉత్సవాల ముగింపులో భాగంగా శుక్రవారం



నేలకొండపల్లిమండలం లోని వివిధ గ్రామాలలో కనకదుర్గమాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. దుర్గామాత ఉత్సవ కమిటీ నిర్వాహకులు రాజపుత్ర సత్యనారాయణ సింగ్ దంపతులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు లింగాలపల్లిలో పామాయిల్ రైతుల రాష్ట్ర స్థాయి సమ్మేళనం

**హాజరు కానున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

*దమ్మపేట, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):*
మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామంలో నేడు అనగా శనివారం ఆయిల్ ఫామ్ రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనం నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 10 గంటలకు జరుగు ఈ రాష్ట్రస్థాయి ఆయిల్ ఫామ్ రైతుల సమ్మేళన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఆయిల్ ఫామ్ సాగు జరుగుతున్న నియోజకవర్గాల శాసనసభ్యులు కూడా హాజరుకానున్నారు. ఈ రాష్ట్రస్థాయి సమ్మేళనం ముఖ్య ఉద్దేశం ఏమిటి అంటే తెలంగాణను ఆయిల్ ఫామ్ తెలంగాణను ఆయిల్ ఫామ్ హబ్‌గా మార్చే తరుణంలో భవిష్యత్తులో 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ ను విస్తరించాలనేదే లక్ష్యం. ఇందులో భాగంగా భవిష్యత్తులో పామాయిల్‌కు మినిమం గ్యారంటీ ధర, ఉత్పత్తి, క్రషింగ్, సాగు, రాయితీల వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం, ప్రభుత్వం దృష్టికి వెళ్లిన సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్చించడం వంటి విషయాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించడం జరుగుతుందని కావున ఖమ్మం జిల్లా పామాయిల్ రైతులు హాజరు కావాలని కోరారు.

## స్థానిక ఎన్నికల సమరానికి సిద్ధం కావాలి

**గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కష్టపడాలి**

**ఎన్నికల సన్నాహక సమావేశంలో రేగా పిలుపు**

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):*
త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి పార్టీ శ్రేణులుసిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఆసుపాక గ్రామంలో బిఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉన్న రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో అధ్వానంగా తయారైందన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కష్టపడాలని, మనం చేసిన అభివృద్ధే మనల్ని గెలిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంబుల ప్రసాద్ కుమారుడు సాయి వర్ధన్‌కి ఎంబిబిఎస్ సీటు వచ్చిన నేపథ్యంలో అతన్ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, సున్నం నాగమణి, బిర్రంవెంకటేశ్వరావు, మోహన్‌రెడ్డి



## వివాహిత ఆత్మహత్య

*బచ్చన్నపేట, అక్టోబరు 3 (ప్రభాతవార్త) :*
అత్త, మామ, భర్త వేధింపులతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన బచ్చన్నపేట మండలంలోని చిన్నరామచర్ల గ్రామంలో చోటుచేసుకుంది. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు మండలంలోని చిన్నరామచర్ల గ్రామానికి చెందిన కొత్తపల్లి ఐలయ్య-పద్మ చిన్న కుమారుడైన కొత్త బాలరాజుకు 15ఏళ్ల క్రితం యాదాద్రి జిల్లా రాజాపేట మండలం. వారిపెల్లి గ్రామానికి చెందిన గౌరీ-పర్వతాలు కుమార్తె కొత్తపల్లి రమ్య(30)ను 20లక్షలు కట్నం ఇచ్చి వివాహం చేశారు. మృతురాలు కొత్తపెల్లి రమ్య అత్త, మామల వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలు బంధువులు ఆరోపించారు. కాగా, మృతురాలు రమ్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటన స్థలానికి ఏసిపి నితిన్ చేతన్, ఎస్సై హమీద్ చేరుకొని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రశాంతంగా దసరా ఉత్సవాలు

*తరిగొప్పుల, అక్టోబరు 3 (ప్రభాతవార్త) :*
తరిగొప్పుల మండలకేంద్రంతో పాటు గ్రామాలలో దసరా పండుగ ఉత్సవాలు ప్రజలు ప్రశాంత వాతావరణంలో గురువారం ఘనంగా




నిర్వహించారు. స్థానిక దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, జమ్మి పూజలు జరిపి భక్తులు దేవతలను దర్శించుకున్నారు. పండుగ వాతావరణం నెలకొని, పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాలపిట్ట దర్శనమివ్వడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, విజయ శుభసూచకంగా భావించారు. గ్రామాల్లో సాంప్రదాయ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించడంతో పండుగ శోభ మరింత పెరిగింది. దసరా అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు అని, ఈ పండుగ అందరికీ స్ఫూర్తినిచ్చేలా ఉండాలని అందరూ ఆకాంక్షించారు. ఎంటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ జి. శ్రీదేవి పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## దసరా పండుగ వేళ విషాదం

**డిజె వాహనం కింద పడి బాలుడు మృతి**

*గూడూరు, అక్టోబర్ 3, (ప్రభాతవార్త)*



దసరా పండుగ వేళ ఓ కుటుంబం తీవ్ర విషాదానికి గురయ్యింది. వాహన ప్రమాద రూపంలో నాలుగేళ్ల చిన్నారిని మృత్యువు కబళించింది. ఈ హృదయవిదారక ఘటన మండలంలోని కొల్లాపురం గ్రామంలో ఈనెల 2న జరిగింది. ఆ గ్రామానికి చెందిన సోలం రాజు నాలుగేళ్ల కుమారుడు సోలం జస్వంత్‌పటేల్ డిజె వాహనం కింద పడి మృతి చెందాడు. దసరా వేడుకల కొరకు ఉపయోగించేందుకు నడుపుతున్న డిజె వాహనాన్ని వెనుకకు తీస్తున్న క్రమంలో జస్వంత్ ఆ వాహనం చక్రాల కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే బాలుడిని తల్లిదండ్రులు మహబూబాబాద్‌కు చికిత్సకై తరలించగా బాలుడు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు గుర్తించారు. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా డిజె ఉపయోగిస్తున్నందుకు యజమాని ఈసం సందీప్, వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపి బాలుడి మృతికి కారణమైన డ్రైవర్ ఈసం చరణ్‌లపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు.




## భర్త చేతిలో భార్య హత్య : రమేష్ బాబు

*నెల్లికుదురు,అక్టోబర్ 3, (ప్రభాతవా*



మండలంలోని ఆలేరు గ్రామంలో భర్త చేతిలో భార్య హత్య చేయబడిన విషాద సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే స్థానిక ఎస్ఐ చిర్ర రమేష్ బాబు విలేకరులతో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... శుక్రవారం 3వ తేదీన మాచర్ల ఉమ వేమునూరు మండలము మహబూబాద్ జిల్లా ఇచ్చిన ఫిర్యాదు మేరకు నా చెల్లెలు మృతురాలు స్వప్న భర్త నరేష్ వయసు(38) గ్రామము ఆలేరు తన పెద్ద కొడుకు విక్రమ్ తాగి రాత్రి లేటుగా ఇంటికి వచ్చాడు. ఈ విషయంలో తన కొడుకును మా చెల్లెలి భర్త నరేష్ మందలిస్తుండగా, ఏమీ అనవద్దని నా చెల్లెలు అడ్డుపోగా నీవే ఇలా సపోర్ట్ చేస్తున్నావని ఇంట్లో ఉన్న గొడ్డలి తీసుకుని నా చెల్లెలు స్వప్న మీదకు కుడివైపు గట్టిగా నరుకగా నా చెల్లెలు స్వప్న బలమైన రక్త గాయంలై అక్కడికక్కడే చనిపోయినది అని ఫిర్యాదు చేసిన క్రమంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలోయువకుడి మృతి

**- రోడ్డుపై బైఠాయించిన మృతుడి బంధువులు**

*బచ్చన్నపేట, అక్టోబరు 3 (ప్రభాతవార్త) :*
రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేటలో జరిగింది. ఎస్సై హమీద్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కందుల ఆర్జున్ (16) అతని స్నేహితుడు కృష్ణప్రసాద్ కలిసి ద్విచక్రవాహనంపై పోచన్నపేట గ్రామం నుంచి ఇంటికి వస్తుండగా ఆలేరు నుంచి బచ్చన్నపేటకు వస్తున్న కారు అతివేగంతో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో వెనుకాల కూర్చున్న అర్జున్ కిందఎగిరి పడడంతో తలకు తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేసి అనంతరం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అర్జున్ మృతి చెందాడు. బైక్ నడుపుతున్న కృష్ణప్రసాద్‌కి తీవ్ర గాయాలు కావడంతో ఎంజీఎంకు తరలించారు. కారు డ్రైవర్ కాశిబుగ్గకు చెందిన బొచ్చ క్రాంతికుమార్ అతివేగం, అజాగ్రతతో వాహనంనడిపి తన కుమారుడి మృతికి కారణమయ్యారని పిర్యాదులో పేర్కొన్నారు. అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. బాదితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

– రోడ్డుపై బైఠాయించి ఆందోళన తెలిపిన బంధువులు..:
కారు ఢీకొని మృతిచెందిన బాలుడి విషయంలో పోలీసులు నిర్లక్ష్యం చేయడం వల్ల పోలీస్‌స్టేషన్ కి ఎదురుగా జాతీయరహదారి పై మృతుడి బంధువులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న ఏసిపి నితిన్ చేతన్ సంఘటన స్థలానికి చేరుకుని మృతుడి బంధువులతో మాట్లాడడంతో మృతుడి బంధువులు ధర్నా విరమిచ్చుకున్నారు. కాగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రఘునాథపల్లి సిఐ శ్రీనివాస్ రెడ్డి, రఘునాథపల్లి ఎస్ఐ నరేష్, జనగామ ఎస్ఐలు రాజేష్, చెన్నకేశవులు, బచ్చన్నపేట ఎస్ఐ హమీద్ ఉన్నారు.







## భక్తులకు ఉచిత మంచినీరు పండ్లు పంపిణీ

మంథని ప్రభాతవార్త :



మంథని పట్టణంలో దసరా వేడుకల్లో పాల్గొన్న భక్తులకు దాహార్తిని తీర్చడానికి పిల్లి సత్తయ్య మంచినీటి పంపిణీ తో పాటు అరటి పండ్లు అందించారు . దసరా పండుగ గురువారం సాయంత్రం నుండి రాత్రి పది గంటల వరకు స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో అరటి పండ్లు భక్తులకు అందించారు . ఉచిత మంచినీరు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ ప్రారంభించారు. భక్తులకు మంచినీరు అరటి పండ్లు పంపిణీ చేసిన పిల్లి సత్తయ్య ను పట్టణ ప్రజలు అభినందించారు.

## ఘనంగా గంగాదేవి నవరాత్రి ఉత్సవాలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



బెస్తపల్లి, శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గంగాదేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. శుక్రవారం మంథని మండలం బెస్తపల్లి గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11 రోజులు అమ్మవారికి పట్టు వస్త్రాలతో నిత్యం పూజ దీప ధూప నైవేద్యంతో పూజారి సుధాకర్ వెలదీశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెస్తపల్లి, దుబ్బపల్లి, చందనాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి సహకారంతోనే మంథని అభివృద్ధి సుసాధ్యం

మాజీ సర్పంచ్ కొత్త రమాదేవి

మంథని రూరల్ ప్రభాతవార్త:



తెలంగాణ ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతోనే మంథని అభివృద్ధి సాధ్యమని మాజీ సర్పంచ్ కొత్త రమాదేవి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే ప్రజా సేవలో ముందుంటానని మంథని మండలం పుట్టపాక మాజీ సర్పంచ్ కొత్త రమాదేవి అన్నారు. అక్కేపల్లి ఎంపీటీసి మహిళా జనరల్ రిజర్వ్ కావడం తో ఈసారి ఎన్నికల్లో బరిలో నిలిచి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను సర్పంచిగా పని చేసిన అనుభవం ఉందని, మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో 2015 ఎన్నికల్లో జెడ్పిటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన అనుభవం ఉందని తెలిపారు. అంతేగాకుండా గ్రామాభివృద్ధికి ఎంతోపాటుపడ్డానని తెలిపారు. తాను, తన కుటుంబం ఇప్పటికీ ప్రజా జీవితంలోనే ఉన్నామని అన్నారు. ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశిస్తే ఈసారి ఎంపిటీసీ గా పోటీచేసి గెలిచి ఎంపీపీ గా ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. తాను ప్రజా సేవలో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు.

# అలాయ్.. బలాయ్‌ని విజయవంతం చేయండి

సామాజిక ఐక్య వేదిక కన్వీనర్ క్యాతం వెంకటరమణ

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 5న సామాజిక ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న అలాయ్.. బలాయ్.. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేదిక కన్వీనర్ క్యాతం వెంకట రమణ పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 13 సంవత్సరాలుగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, వివిధ సామాజిక వర్గాలను ఒకే తాటిపైకి తీసుకురావడం ప్రధాన ఉద్దేశ్యమని, వైశ్యామ్యాలు మరచి ఆత్మీయ సోదర భావంతో అందరం ఒకటే అనే భావనను ప్రతి హృతిలో పెంపొందించుటకు ఈ అలాయ్... బలాయ్ దోహదపడుతుందని అన్నారు. అలాయ్.. బలాయ్ ఆహ్వాన సమితి అధ్యక్షులు బండారి రాజమల్లు మాట్లాడుతూ 50 కుల సంఘాల ప్రతినిధులు దాదాపు 500 మంది ఆదివారం జరిగే అలాయ్.. బలాయ్ కార్యక్రమానికి హాజరుకానున్నట్లుగా తెలిపారు. అధిక సంఖ్యలో సామాజిక వర్గాల ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. ముఖ్య అతిథులుగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కోలేటి దామోదర్, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సబ్బు మల్లయ్య, రాంటెంకి శ్రీనివాస్, రెడ్డి భాస్కర్, దుబాసి బొందయ్య, నంది నగేష్, బూర్ల దామోదర్, ఆర్‌ఎస్ మూర్తి, మాటేటి సతీష్, బొద్దుల వేణు తదితరులున్నారు.

## ఖనిలో ఘనంగా గాంధీజీకి నివాళి

వ్యాళ్ళ హరీష్

గోదావరిఖని, ప్రభాతవార్త:



మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగ సందర్భంగా గురువారం రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గల గాంధీ విగ్రహానికి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ... గాంధీజీ అహింస మార్గంలో భారత దేశ స్వాతంత్రం సాధనకు కృషి చేశారని, గాంధీ బాటలో శాంతియుతంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానుభావుడిగా కెసిఆర్ నిలిచిపోతాడని అన్నారు. స్వరాష్ట్ర తెలంగాణను పదేళ్లపాటు పాలించి రైతులు ప్రజలు సబండవర్గాలకు కెసిఆర్ తెలంగాణ ఖిబాపుఖిలా నిలిచారని కొనియాడారు. కాంగ్రెస్ మాయమాటలతో అమలు చేయలేని హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను అరిగోశ పెడుతున్నారని బంగారు తెలంగాణకు మళ్ళీ కెసిఆర్ బాపు రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు గ్రామ రైతులు, ప్రజలు సిద్ధమయ్యారని హరీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి జాహిద్ పాషా, అనుముల కళావతి, పర్స స్వాతి, కడమండ శ్రీహరి, వంశీకృష్ణ , పోయిల రవి, కొండ సురేష్ , అల్లి గణేష్, గొర్రె నర్సింగరావు, శంకరయ్య, కరాటే రాములు, ఉదయ్, శ్రీనివాసరావు, ఎండి మోయిన్, బొట్లపోచం తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎన్టీపీసీలో గాంధీ జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఎన్టీపీసీలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని మహాత్మ గాంధీ స్టేడియం వద్ద జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎన్టీపీసీ రామగుండం ఈడి చందన్ కుమార్ సమంతా హా జరై మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, అహింసా, నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనం మహాత్మ గాంధీ అని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం మహాత్మ గాంధీ ఎంతో కృషి చేశారని స్వతంత్ర పోరాటంలో ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల జీఎంలు, అధికారులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం సాధించిన శ్రీరామ్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని గంగానగర్‌కు చెందిన కుడుతాల శ్రీరామ్ గ్రూప్ 2 ఫలితాల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్‌గా ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరె కుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు ఆదర్శంది సమ్మారావు, మండల అధ్యక్షుడు మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ద్యాగం చంద్రమోహన్, సంఘ సభ్యులు వీరన్న, రాజేశ్వర్ రావు, రవి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కవిత ఆశ్రమంలో ఘనంగా దసరా వేడుకలు

నూతన వస్త్రాలు పంపిణీ చేసిన ప్రముఖులు

గోదావరిఖని,ప్రభాతవార్త:

రామగుండం తబిత ఆశ్రమంలో ఉన్న నిస్సహాయ పిల్లలతో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందన ని అధ్యక్షులు మద్దెల దినేష్ తెలిపారు.గురువారం దసరా పండగ సందర్భంగా రామగుండం లోని తబిత ఆశ్రమంలోని పిల్లలందరికీ సౌజన్య దినేష్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పండుగ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజు, ఆర్.ఎం.ఓ అప్పారావు లు పాల్గొన్నారని, వారి చేతుల మీదుగా నూతన వస్త్రాలు పిల్లలకు పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఆశ్రమం లోని పిల్లలు నిస్సహాయులై , తల్లిదండ్రులు లేని వారు ఈ ఆశ్రమంలో సేదతీరుతూ వారికి పండుగల నేపథ్యం లో కుటుంబ సభ్యుల మధ్యలో ఉండాల్సిన పిల్లలు నిస్సహాయులై, వివిధ కారణాలతో తల్లిదండ్రులను కోల్పోయి, దేవాలయం లాంటి భద్రత కలిగిన తబిత ఆశ్రమంలో సేదతీరుతున్న పిల్లల మధ్య దసరా పండుగ వేడుకలు జరుపుకోవడం ఎంతో శుభపరిణామమని వారు పేర్కొన్నారు.నేటి ఈ పిల్లలే రేపటి మేధావులని వారు కొనియాడారు.ఈ పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజలు, కార్మికవర్గం, ఉన్నత వర్గాలు, వ్యాపారవర్గాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మరియు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు ఆశ్రమం లోని పిల్లలకు అండగా నిలవాలని, ఈ పిల్లల అభివృద్ధికై అన్ని రకాల సహాయ సహకారాలు మా వైపు నుంచి కూడా ఉంటాయని వారు పేర్కొన్నారు. అనంతరం పిల్లలకు అన్నదానం చేసి, పండ్లు, స్వీట్లు, కూల్ డ్రింక్స్ వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు మారుపల్లి నవీన్, అన్వర్, పానుగంటి రవి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్, ఏఐటీయుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఏ.గౌస్ తో పాటు ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్, విమలలు పాల్గొన్నారు.



## జాగృతి పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త




చెన్నారావుపేట గ్రామంలోని స్థానిక జాగృతి పాఠశాలలో శుక్రవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. పాఠశాలలో 1999 2000 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు సిల్వర్ జూబ్లీ సంవత్సరం సందర్భంగా వారంతా ఒకే వేదికపై కలుసుకున్నారు. ఒకరి ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని పాఠశాలలో చదివిన నాటి రోజులను గుర్తు చేసుకున్నారు అలాగే నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల హెచ్ఎం ఈగ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదల అలవర్చుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. వాటి ద్వారానే జీవితంలో లక్ష్యాన్ని చేరుకోవచ్చు అన్నారు. పూర్వ విద్యార్థులు కాసుల రవికుమార్ బాలకృష్ణ సమన్వయ పరిచిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, చంద్రమోళి, వెంకటేశ్వర్లు, ప్రకాష్, బిక్షపతి, హరిప్రసాద్ విద్యార్థులు రాజేష్, రవి, అశోక్, కర్ణాకర్, రాధిక, కవిత, కోరె దేవేంద్ర, చెవ్వ దేవేంద్ర, రజిత భవానిలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు

చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు సిద్ధన రమేష్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపించేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మండల ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, ఈర్యా నాయక్, మండల కార్యదర్శి చేవ్వ వెంకన్న, కోశాధికారి చిప్ప లక్ష్మణ్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరె కుమార స్వామి, నాయకులు బొంత శ్రీను, కుండే కుమారస్వామి, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు

నల్లబెల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాలలో భారత జాతిపత మహాత్మజయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ గాంధీజి చిత్రపానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గాంధీజి జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయా ప్రాంతాలలో యువజన సంఘాల ఆద్వర్యంలో గాంధీజి జయంతి వేడుకలు నిర్వహించగా నల్లబెల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజయంతి వేడుకలను పురస్కరించుకొని ఆ మహానుభావుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం పండ్ల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా సంఘాల జిల్లానాయకులు, మండల నాయకులు, అధ్యక్ష కార్యదర్శులు, అధ్యక్ష, కార్యదర్శులు, పాలకమండలి సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన దసరా సంబరాలు

**-శాంతియుత వాతావరణంలో రావణసురవద వేడుకలు**

నల్లబెల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని అన్ని గ్రామాలలో పండుగ వేడుకలు కుటుంబ సభ్యులు, బందుమిత్రుల మధ్య అంబరాన్ని అంటాయి. మండల కేంద్రంలోని రంగలీల మైదానంలో రావణసుర వద కార్యక్రమం దిక్కులు పెక్కటిల్లేలా దీపావళి టపాసులతో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. మేడపల్లి గ్రామంలో సైతం రావణాసుర వద కార్యక్రమం సంబరాల మధ్య జరిగింది. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ దేవతలతో పాటు గ్రామ పులగం స్థలంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం షమీ పూజ నిర్వహించారు. అనంతరం శరన్నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి వాహన పూజ చేయించుకున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహకులతో పాటు భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. సంబంధిత పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రంలోని సీతారామాలయంతో పాటు రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలతో పాటు షమీ వృక్ష పూజలు నిర్వహించారు. మొత్తంగా మండలంలోని అన్ని గ్రామాల్లో దసరా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని గత దసరా ఉత్సవాల్లో జరిగిన అలజడులను దృష్టిలో ఉంచుకొని అలాంటి పరిణామాలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ గట్టి బందుబస్తు నిర్వహించారు. గ్రామీణ సీఐ సాయిరమణ, స్థానిక ఎస్ఐ వీ.గోవర్ధన్, అన్ని పార్టీలతో పాటు స్థానిక ప్రజలతో ప్రత్యేక చొరవతో అవగాహన కల్పించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజల సహకారంతో ప్రశాంత వాతావరణంలో దసరా వేడుకలు నిర్వహించినట్లు నిర్వహకులతో పాటు పోలిస్ అధికారులు పేర్కొన్నారు.

## విలేజ్‌డెవలప్మెంట్ సొసైటి నూతన కమిటీ ఎన్నిక

ఖానాపురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త





విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన నూతన కమిటీ సమావేశంలో నూతన అధ్యక్షులుగా పోతరాజు అశోక్‌ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షు లుగా అలువాల మదన్, సొరపు నవీన్,ప్రధాన కార్యదర్శి గా తోట రవి,సహాయ కార్యదర్శిగా కొనుకటి మోహన్, తోట శ్రీకాంత్,కోశాధికారి గా చెంచల లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షులుగా చెంచాల కృష్ణ బైరగోని సుధాకర్,కత్తాల వెంకటేశ్వరరావు, కూస కుమారస్వామి, కార్యనిర్వాహక సభ్యులు భగత్ యువజన సంఘం అటికె దేవేందర్, నేతాజీ యువజన సంఘము కన్నెబోయిన చిరంజీవి, శ్రీ చైతన్య యూత్ అసోసియేషన్ చింతల శ్రావణ్, శివాజీ యువజన సంఘము పల్లెపటి సంపత్ రావు, కాకతీయ యూత్ అసోసియేషన్ లెంకలపెల్లి రవి, రుద్రమదేవి యూత్ అసోసియేషన్ మద్దూరి శ్రీకాంత్, యువజన యువజన సంఘం కెల్లపు విష్ణు మూర్తి, అంబెద్కర్ యువజన సంఘం అలువల రవి, సలహాదారులుగా పేరాల సతీష్ చంద్ర,మాట్రాజు వెంకన్న, లొంక అశోక్, వల్లే శ్రీశైలం, కోరే కుమారస్వామి, సిరికొండ అనిల్,కెల్లపు విష్ణుమూర్తి, బల్గూరి విజాకరరావు, వల్లే శ్రీనివాస్, జినుకల అశోక్, ముంజాల రాజేందర్, తాళ్ల సంతోష్, వెన్ను పూర్ణచందర్, వల్లే నరసయ్య, లింగ బత్తుల యాకస్వామి, తీగల విద్యాసాగర్ రావు, కొనుకటి రాజు, కొనుకటి చిన్న నర్సి రెడ్డి, కొనుకటి సుధన్, పెరుమాండ్ల శ్రీనాథ్, బండి సాంబరాజు, బత్తిని ఉమేష్,కొనుకటి మహిపాల్, జంగిల్ బిక్షపతి, నూతనంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో చెపురి సత్యనారాయణ, అలువాల బాబు, అలువాల అనిల్, అలువల కిరణ్, చేపూరి ప్రశాంత్,లింగాల మల్లికార్జున్,లెంకలపెల్లి రవి భూస రాజు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరి మృతి

చెన్నారావుపేట ప్రభాతవార్త



ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన విషాదకర సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో శుక్రవారం రాత్రి నెలకొంది స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన మరాటి బీరన్న(42) అనే వ్యక్తి ఒకరి వద్ద పశువుల కాపరిగా ఉన్నాడన్నారు రోజు మాదిరిగానే మేకలను పాకలో తొలి ఇంటికి వెళ్తున్నారన్నారు ఈ క్రమంలో ఉప్పరపల్లి ప్రధాన రహదారి అక్కల్ చెడ క్రాస్ రోడ్ సమీపంలో రాత్రి ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది అన్నారు ఈ ప్రమాదంలో వీరన్న తలకు బలమైన గాయాలు తగిలాయన్నారు అంబులెన్స్ లో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు చికిత్స పొందుతూనే ఆరోగ్యం విషమించి మృతి చెందాడన్నారు మృతునికి భార్య రజిత ఇద్దరు కుమారులు ఉన్నారు కాగా పొద్దంతా పశువుల మేపడానికి వెళ్లి ఇంటికి వస్తున్న క్రమంలో ఇలా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి వారు కన్నీరు మున్నీరుగా విలపించారు

## గోపా అధ్వర్యంలో గౌడ సంఘ సభ్యులకు సన్మానం

నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త



గోపా ఆధ్వర్యంలో పట్టణ గౌడ సంఘ సభ్యులకు కంఠమేశ్వరుని ఆలయంలో శాలువాలతో శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్బంగా వరంగల్ జిల్లా గోపా అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ కంఠమేశ్వరుని వేడుకలు విజవంతం చేయుటకు అందరూ కృషి చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా గీత కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు,ప్రజా ప్రతినిధులు, జర్నలిస్ట్ సోదరులు కలిసి కట్టుగా ఉండి కన్నుల పండుగగా జరుపుకోవాలని సుధాకర్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్,గిరాగాని శ్రీనివాస్ గౌడ్, కొయ్యేడి సనత్ గౌడ్, విలాసారాపు నరేందర్ గౌడ్, గండి లింగయ్య గౌడ్, దుపటి మనోహర్ గౌడ్, వేముల సాంబయ్య గౌడ్, ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, పుల్లూరు శ్రీనివాస్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## చాపలబండ విద్యార్థినికి మెడిసిన్‌లో సీటు

దుగ్గొండి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన బోనగిరి పల్లవి మెడిసిన్‌లో సీటు సాధించినట్లు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు మహేశ్వరం బాలాజీ టెక్నో పాఠశాలలో చదవారన్నారు. హైదరాబాద్ శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారన్నారు. ఇటీవల నీట్ పరీక్ష రాయగా 358 మార్కులు వచ్చాయన్నారు. కొమురబీమ్ జిల్లా అసిఫాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ మెడికల్ సీటు వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోనగిరి కమలాకర్-కళ్యాణి దంపతుల కుమార్తె పల్లవి మా నాన్న ఆర్మీలో పనిచేసి ఇటీవల పదవీవిరమణ పొందారన్నారు. మానాన్న దేశ సేవ చేసిన విధంగా ప్రజాసేవలో నేను కొనసాగుతానన్నారు. నరాల ప్రత్యేక విద్యనభ్యాసించి ప్రజలకు సేవ చేస్తానన్నారు. గ్రామస్తులు బందువులు అభినందినలు తెలిపారన్నారు. నాకు సీటు వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# మండలంలో ఘనంగా దసరా వేడుకలు

**శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు**

**పసర రావణ సుర వధకు భారీగా తరలివచ్చిన ప్రజలు**

**దసరా వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు**

గోవిందరావుపేట ప్రభాతవార్త

దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని చల్వాయి, గోవిందరావుపేట,పసర గ్రామాలలో జమ్మి పూజ వేడుకలకు గురువారం నాడు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ హాజరయ్యారు.పసర నాగారం గ్రామంలో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, రావణాసురుడి దహన కార్యక్రమం అంబరాన్ని అంటింది. మండల వ్యాప్తంగా గురువారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని ఆయా గ్రామాలలోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసర రామాలయ ప్రధాన అర్చకులు డింగిరి రంగాచార్యులు రామాలయం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుంచి పసర నాగారం బొడ్రాయిదగ్గరకు వెళ్లి సంప్రదాయ పూజలు నిర్వహించి, యువకులు యువతీలు, నృత్యాలు చేస్తూ ఊరేగింపుగాబయలుదేరారు. పసర చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాల నుంచి



కార్లు, ట్రాక్టర్లలో, భారీగా ప్రజలు తరలి రావడంతో,ఊరేగింపుతోపసర చౌరస్తా సందడిగా నెలకొంది. ఆరు గంటల 48 నిమిషాల సాయంత్రం సమయానికి 163వ జాతీయ రహదారి,పసర నాగారం వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటుచేసిన రావణసుర వద్దకు చేరుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రావణాసురుడి చిత్ర పటాన్ని కి ముఖ్య అతిగా పైడాకుల అశోక్, రావణ సుర వద స్థలంలో, నూతన ఎలక్ట్రానికల్ మోడల్స్ తో తయారు చేసిన రావణాసురుడు ని, విద్యుత్ వైర్ల కలెక్షన్ ద్వారా,6: గంటల54 నిమిషాల సమయానికి జిల్లా అధ్యక్షుడు స్విచ్ ఆన్ చేయడంతో రావణాసురుని చుట్టూ స్విచ్ బోర్డ్ ల కాంతుల వెలుగులతో ఆకర్షణ తో ఆ ప్రాంతం మొత్తం వెలుగులుగా వెలిగాయి. రామలక్షణ జానకి, జై బోలో హనుమాన్ కి అంటూ యువత నినాదాలు ఇస్తూ ఆ ప్రాంతం మొత్తం మారు మోగిపోయింది. అనంతరం జిల్లా అధ్యక్షుడు మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అశోక్ మాట్లాడుతూ, దసరా పండుగ చెడుపై మేలుకి ప్రతీక అని, జమ్మి చెట్టు పవిత్రతతో కూడినది కాబట్టి శాస్త్రోక్తంగా పూజించడం మన సంప్రదాయంలో ఉన్న గొప్ప ఆచారం అని పేర్కొన్నారు. ఈ పూజ ద్వారా ప్రజల ఇళ్లల్లో శాంతి ఐశ్వర్యం సుఖసంతోషాలు కలగాలని, ఆయన కోరుకున్నారని తెలిపారు. పసర పోలీస్ స్టేషన్ సిఐ దయాకర్, ఎస్సై అచ్చు కమలాకర్ లు ఒకరినొకరు శమీ పత్రాన్ని ఇచ్చి పుచ్చుకొని విజయదశమి వేడుకలను ఘనంగా శమ్మీ వృక్షానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పసర సీఐ మాట్లాడుతూ, మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దసరా వేడుకలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. ,దసరా ఉత్సవ కమిటీ చైర్మన్ మాజీ సర్పంచ్ ముద్ద బోయిన రాము, దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బుర్ర సురేందర్ గౌడ్, కోకన్వీనర్ పులి గుజ్జు వెంకన్న, బొమ్మ గాని శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులుదిడ్డి మోహన్ రావు, గొంది కిరణ్, జనార్దన్, సంసుత్ రాజన్న నాయక్, మడిపల్లి శ్యామ్,ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# కాటాపురంలో విజయ దశమి జమ్మి ఉత్సవం

**విజయదశమి విజయోత్సవవే దుకలు**

**సాకరేవు రోడ్డువద్ద జమ్మిచెట్టు కు పూజ**

**సీతారాములఉరేగింపు**

**రావణాసురుడిని వధించిన యువకుడు కోడిసతీష్**

**జనసంద్రంగా జమ్మిపూజ రావ ణ వధ**

మేడారం ప్రభాతవార్త అక్టోబర్ 03



మండలంలోని కాటాపురం లో విజయ దశమి



పండుగను అన్నివర్గాల ప్రజలు కనులవిందుగా జరుపుకున్నారు. గ్రామంలోని పెద్దలు యువకులు రామాలయం వద్దకు చేరుకుని ఊరేగింపుకు సీతారామలక్ష్మణులను సిద్ధంచేయించారు. అయ్యగారు షన్ముకచారి మంత్రోశ్చరన చేయగ దప్పుచప్పుళ్లతో గుడినుంచి బయలుదేరి శ్రీ రామనామస్మరణతో దిడ్డొల్లవాడనుంచి సాగరేవు వద్దకు చేరుకున్నారు. మహిళలు యువకులు పెద్దలు గ్రామస్తులు పెద్దమొత్తంలో తరలివెల్లారు. ..

**సాకరేవురోడ్డు వద్దజమ్మి పూజ**

ఊరిశివారులోగల సాకరేవు రోడ్డువద్ద తోటలో శ్రీ సీతారామలక్ష్మణులకు పూజలు చేశారు.అయ్యగారు షన్ముకచారి మంత్రోశ్చరణ చేయగా మామిడి ఆకుతో కూడిన కంకణాలు అందరికి కట్టారు. ఎదురుగా ఉన్నటువంటి జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దోసకాయను సీతారామలక్ష్మణుల వద్ద మొక్కులు సమర్పించారు. పండు,పలహారం చక్కెరను దేవుని ప్రసాదంగా పంపిణిచేశారు. జమ్మిపూజ విజయ దశమి సందర్భంగా చేయడం ప్రత్యే కతను సంతరించుకుంది.ఊరిలోని వారంతా అక్కడికి చేరుకుని తిలకించారు.



**బానంతోరావణవదచేసిన యువకుడు కోడిసతీష్**

విజయ దశమి పండుగను పురస్కరించుకుని జమ్మిపూజ, రావణవద చేశారు. యువనేత కోడిసతీష్ బానం చేతబూని రామానాయుడు చిత్రపటానికి గురిపెట్టి కొట్టారు మూడుదపాలుగా కొట్టాలని కొరగా మూడవ దపాలొబాణం గూరితప్పకుండా తగిలి అంటుకుని కాలింది. ఈరావణాసురుడి వదను తిలకించుటకు బెస్తగుంపు, క్రాస్ రోడ్డు, పెరకవాడ, బొడ్రాయిగుంపు, దామెరవాయి, ఐలాపురం, ఎస్సీకాలనీ, గౌడకాలని, లలోని గ్రామపెద్దలు, మహిళలు, యువతీ,యువకులు, బారీ ఎత్తున హాజరయి తిలకించి ఆనందం వ్యక్తం చేశారు.

ములుగు వార్త

## గాంధీజీకి ఘన నివాళులు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపితకు పాలాభిషేకం

ప్రభాతవార్త ఏ టూర్ నాగారం అక్టోబర్ 3:



గాంధీ జయంతి సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం జాతిపితకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక బొడ్రాయి సెంటర్ నందు గల గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘ నాయకులు పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి, నివాళులర్పించారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ సత్యం ,అహింస గాంధీజీ చూపించిన మార్గమని ఆయన చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని , దేశ సమైక్యతకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు బచ్చు సత్యనారాయణ, వెలగందుల మాధవ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు సతీష్ కుమార్ ,శివాలయం కమిటీ చైర్మన్ మడుగురి ప్రసాద్, చిదిరాల శ్రీనివాస్, పోగుల లక్ష్మీనారాయణ ,గంజి సాంబశివరావు, బచ్చు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో దసర పండగ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయి

**పసర ఎస్ఐ అచ్చ కమలాకర్**

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలో ఉన్న, అన్ని గ్రామాలలో గురువారం నాడు జరిగిన దసర పండగ ఉత్సవాలు భారీ బందోబస్తు నడుమ జరిగినాయని పసర ఎస్సై అచ్చు కమలాకర్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గురువారం దసరా పండుగ రావడం, అక్టోబర్ రెండవ తేదీన గాంధీ జయంతి కవడంతో, ఒకేరోజు రావడం వలన, గోవింద మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ముందస్తుగానే భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని, మద్యం దుకాణాలు, మాంసం దుకాణాలు ముందస్తుగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి బందు చేపించినామని అన్నారు. దసరా పండుగ నాడు రూల్స్ ఉల్లంఘించి బెల్ట్ షాప్ లు నిర్వహించిన నలుగురిపై కేసులు పెట్టినామని, పసరా లోని రావణాసుర వద దగ్గర తాగి వచ్చిన కొంతమంది ఆకతాయిలు విధుల్లో ఉన్నటువంటి పోలీస్ సిబ్బందికి ఆటంకం కలిగిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించినటువంటి, మద్యం మత్తులో ఉన్న ఐదుగురు వ్యక్తుల మీద కేసులు పెట్టామని తెలిపారు. భవిష్యత్తులో ఎవరు కూడా ఇలా గొడవలు చేస్తూ కేసుల పాలు కావద్దని, పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

# పదవుల కన్నా పార్టీ, శ్రేయస్సే ముఖ్యం

**స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం**

**కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలి**

**రిజర్వేషన్ నాకు అనుకూలంగా రాకపోయినా నేను ఏం కుంగిపోను**

**నా ఆఖరి బొట్టు వరకు పార్టీ గెలుపు కోసం కృషి చేస్తా**

**కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేయాలి**

**కాంగ్రెస్ పార్టీ పెట్టిన ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి**

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్**

గోవిందరావుపేట ప్రభాతవార్త



పదవుల కన్నా, పార్టీ శ్రేయస్సే ముఖ్యమని, స్థానిక సంస్థల ఎన్నికలలో విజయమే నా లక్ష    ్యమని, గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. శుక్రవారం గోవిందరావుపేట మండల చల్వాయి గ్రామంలో గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని, అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచేల కార్యకర్తలు పని చేయాలని సూచించారు.ఈ సందర్భముగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేయాలి అని,స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని అన్నారు. మొదటి విడత లాగే, రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులకు అందేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత పదవులు దక్కుతాయని అన్నారు. వ్యక్తిగత పదవుల కన్నా పార్టీ శ్రేయస్సే ముఖ్యం అని, పార్టీ కంటే గొప్పది ఏది లేదని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జనాభా దామాషా మరియు రొటేషన్ పద్ధతి ద్వారా ములుగు జిల్లా జెడ్పీ చైర్మన్ పీఠం ఎస్టీ మహిళకు దక్కింది అని, పార్టీ ఎవరికి జెడ్పీ సీటు ఇచ్చిన నేను పనిచేస్తానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిది అని, కన్నతల్లి లాంటి పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలది అన్నారు. అదేవిధంగా కార్యకర్తలను కాపాడాల్సిన బాధ్యత నాదేనని, పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

గోవిందరావుపేట ప్రభాతవార్త

దేవీ శరన్నవరాత్రి ఉత్స వాలు భాగంగా పసర రామాలయ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి భక్తులు నిమజ్జనానికి తరలించారు. ఈనెల 22 తేదీ నుంచి ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు విజయదశమితో ముగిశాయి. గత పదకొండు రోజులపాటు అంగరంగ వైభవంగా పూజలందుకున్న దేవీమాత గురువారం నిమజ్జనానికి తరలివెళ్లింది. అమ్మవారిని తరలించడానికి ముందు వివిధ రూపాల్లో అమ్మవారికి కట్టిన చీరలను దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా నవరాత్రులలో అమ్మవారి సన్నిధిలో, మొదలుకొని ఒకటవ నవరాత్రి నుంచి తొమ్మిదవ నవరాత్రి వరకు అమ్మవారి సన్నిధిలో ఏ రోజుకు ఆ రోజు నాడే





రామాలయ కమిటీ సమక్షంలో భక్తుల సమక్షంలో డ్రాగ తీసిన అమ్మవారి చీరలను డ్రాలో వెళ్లిన వారికి భక్తులకు అందజేశారు. రామాలయ కమిటీ, నవరాత్రి చీరలను వేలం వెయ్యడం జరిగింది.అమ్మవారు రోజుకొక రూపంలో భక్తుల పూజలు అందుకుంది. దేవీమాత శోభయాత్ర జరిగిన దారిపొడవున భక్తులు మంగళహారతులను, కొబ్బరి కాయలను, నైవేద్యాలను సమర్పించుకున్నారు. అమ్మవారి ముందు డీజే చప్పుళ్లతో, కోలాటాలతో, భవాని భక్తులు, సాధరణ భక్తులు నృత్యాలు చేస్తూ తన్మయత్వం చెందారు. బాణ సంచాలను కల్చుతు, కాశాయ జెండాలను పట్టుకొని ర్యాలీగా అమ్మవారికి స్వాగతం పలికారు. దేవీమాత రామాలయ కమిటీ నిర్వాహకులు అమ్మవారి ప్రసాదం దారిపొడవున భక్తులకు పంపిణీ చేశారు. జై భోలో జగదంబే, దేవీమాతకు జై.. జైజై మాత.. అని నినదిస్తూ భక్తులు అమ్మవారిని నిమజ్జనానికి తరలించారు. అర్ధరాత్రి వరకు సాగిన ఊరేగింపు.. ఆ తర్వాత విగ్రహాని గోదావరికి తరలించారు.దుర్గామాత శోభయా రాంపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ    ్మ గణపతి ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత శోభాయాత్రను గురువారం ఘనంగా నిర్వహించారు. దేవి నవరాత్రి ఉత్స వాలలో భాగంగా 11వ రోజైన గురువారం దుర్గామాతను ప్రత్యేక రథంలో ఉంచి శోభాయాత్రను నిర్వహించారు. అమ్మవారు ప్రతిరోజు రోజుకు ఒక రూపంలో భక్తుల పూజలు అందుకుంది. భక్తులు కుంకుమ పూజలు, అర్చనలు, నిత్య హోమాలు, ప్రతిరోజు నిత్య అన్నదానములు నిర్వహించారు. కొలువైన దుర్గామాతకు ప్రత్యేక రథంలో ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. అమ్మవారి ముందు భవాని భక్తులు సాధారణ భక్తులు నృత్యాలు, చేస్తూ తన్మయత్వం చెందారు. లక్ష్మీ    ్మ గణపతి ఉత్స వ కమిటీ నిర్వాహకులు అమ్మవారికి ప్రసాదం దారి పడుగున భక్తులకు పంపిణీ చేశారు. జై బోలో జగదాంబే, దేవి మాతకు జై జై మాత నినాదిస్తూ భక్తులు అమ్మవారిని నిమజ్జనానికి తరలించారు.



# ఏటూరునాగారం వార్త

## కష్టపడి చదివితే విజయం తథ్యం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



కష్టపడి చదువితే విజయం వరిస్తుందని గ్రూప్ వన్ లో డీఎస్పీ ఉద్యోగం సాధించిన లతీఫా ఆశ అన్నారు. విజయదశమి నాడు మార్కండేయ కాలనీలోని బస్తీ వాసులు గ్రూప్ వన్ లో డిఎస్పీగా ఉద్యోగం సాధించిన లతీఫా ఆశాను శాలువాతో పూల ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆశా మాట్లాడుతూ నేటి యువత కష్టపడి చదివితే విజయం సాధించవచ్చు అని తమ లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష    ్యం కోసం విజయం సాధించే వరకు పోరాటం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కండేయ కాలనీ బస్తీ వాసులు చెరుకుపల్లి రాజిరెడ్డి గీతారెడ్డి, బండారి నరేందర్ మాధవి, బొల్లవేణి మల్లయ్య కేతమ్మ, ఆడెపు రవి సంధ్య,వడ్లూరి శశి కుమార్ సరిత, ఆకుల సంజీవ్ మానస, రాములు మాధవి, రవి షబానా, జెట్టి రాము లక్ష్మి    ్మ, కోటగిరి శ్రీకాంత్ సరిత, సదయ్యా రజిత, గోపి స్వప్న, రాంబాబు అన్నపూర్ణ, కోటేశ్వర్, వైద్య శ్రీనివాస్, సుధాకర్, మార్కండేయ కాలనీ యువకులు బండారి రేవంత్, జెట్టి శ్రీ వర్షిత్, కోటగిరి శ్రీమాన్, సాయి ప్రణవ్, బండారి నర్మద, తదితరులు పాల్గొన్నారు, అనంతరం గోవర్ధన్ పూజారి విజయ దశమి సందర్భంగా జమ్మి పూజ చేశారు.

## ఉత్తమ ర్యాంకు సాధించడమే ధ్యేయం

**రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం నగరానికి స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 లో ఉత్తమ ర్యాంకు సాధించడమే ధ్యేయమని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణ శ్రీ అన్నారు. గత పదిహేను రోజులుగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ముగింపు పురస్కరించుకొని ఉత్తమ సేవలందించిన పారిశుద్ధ్య సిబ్బందికి నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమలో శాలువా కప్పి సత్కరించడంతో పాటు మెమెంటో ప్రదానం చేసారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ లో మెరుగైన మార్కులు సాధించడానికి అవసరమైన అన్ని అంశాలపై దృష్టి సారించాలని అన్నారు . ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని అన్నారు . సత్కారం అందుకున్న వారిలో డ్రెయిన్ క్లీనర్లు అవినాష్,రాజు,వెంకటేష్, రమేష్, సారయ్య , విశ్వనాథ్, నాయక్ , మల్లేష్ ,సదయ్య, కొమురయ్యే,, లింగమూర్తి , పోష, కంపోస్ట్ యార్డ్ ఆపరేటర్ ప్రకాష్, జవాన్లు తిరుపతి, సారయ్య, దయానంద్ , వెహికిల్స్ ఇంచార్జ్ నరేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, నాగ భూషణం, పి ఆర్ ఓ కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమీషనర్ మారుతి ప్రసాద్ , డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.






## భారతమాత ముద్దుబిడ్డలు గాంధీ, శాస్త్రీ

*అక్టోబర్ 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం రోజున గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...గాంధీ చూపిన సత్యం, అహింస మార్గాలు సదా ఆచరణీయమని అన్నారు.భారత మాతను బ్రిటిష్ పాలకుల చెరనుంచి విడిపించిన మహనీయుడు మహాత్మా గాంధీజీ అని కొనియాడారు.దేశంలోనే అత్యంత నిజాయితీపరుడైన నాయకుడు లాల్ బహుదూర్ శాస్త్రీ గారని అన్నారు.రైతులను, సైనికులను కీర్తించి, జై జవాన్, జై కిసాన్ అని నినదించిన గొప్ప నాయకుడు శాస్త్రి గారని అన్నారు.కార్యక్రమంలో మాజీ



కార్పొరేటర్ జోరిక రమేష్, సీనియర్ నాయకులు సల్వాజీ రవీందర్ రావు, నరెడ్ల శ్రీధర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు కోటేశ్వరరావు, విజయ్ రెడ్డి, రఘు, సూర్య కిరణ్, మహేందర్, సదాంత్, గౌస్ ఖాన్, చిన్న, వినీల్ రావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయ దశమి వేడుకలు

*పరకాల అక్టోబర్ 3 (ప్రభాత వార్త)*

తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతీక విజయ దశమి వేడుక గురువారం ప్రజలు సంబురంగా జరుపుకొన్నారు. వివిధ ప్రాంతాల్లో ఉండే వారంతా పండుగకు తమ సొంతూళ్లకు రావడంతో పరకాల డివిజన్ వ్యాప్తంగా గ్రామాలన్నీ సందడిగా కనిపించాయి. మరో వైపు పలు దేవాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం శమీ వృక్షాన్ని పూజలు చేశారు. కుటుంబ సభ్యుల ఆత్మీయ ఆలింగనాలు, ఆశీర్వచనాలు, బంధుమిత్రుల అలయ్ బలయ్ అందరిలో ఆనందాలు నింపింది.పరకాల పట్టణంలోని పశువుల సంత మైదానంలో రావణాసుర వధ కార్యక్రమాలు నిర్వహించగా పెద్ద ఎత్తున జనం పాల్గొని పటాకులు కాల్చి, కేరింతలతో హోరెత్తించారు.

వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షి ంచుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒకరిపై ఉందన్నారు. నాడు సమాజ పరిరక్షణ, లోకకల్యాణం కోసం శ్రీరాముడు రావణాసురుడిని వధించినట్లు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా ఏటా దసరా వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఆధునిక సమాజంలో ప్రజలు చెడు మార్గం వైపు వెళ్లకుండా, చెడ్డవాళ్లను ఆదరించకుండా మంచి మార్గంలో పయనించాలని కోరారు. పరకాల పట్టణాన్ని అన్నిరంగాల్లో ముందుంచడం కోసం నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాత నిమజ్జనం



*పరకాల అక్టోబర్ 3 (ప్రభాత వార్త )*

నవరాత్రులు పూజలందుకుని, మరో ఏడాది దాకా మీకు అండగా ఉంటానని అభయమిచ్చి, తనను నమ్ముకున్న వారికి విజయాలు కలగాలని ఆశీర్వదించి, తన సోదరి గంగమ్మ చెంతకు పయనమైన దుర్గమ్మ తల్లికి శుక్రవారం భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. పరకాల పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జనం అంగరంగ వైభవంగా జరిగింది. భవాని కుంకుమేశ్వర ఆలయంలో పూజారులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచే భక్తులు మంటపాలను పెద్ద ఎత్తున సందర్శించి, పూజలు నిర్వహించారు. అనంతరం అందంగా తీర్చిదిద్దిన వాహనాల్లో డప్పు చప్పుళ్ళు, మహిళల కోలాటాలు, యువకుల ఆటపాటల మధ్య చలివాగు కు తరలించి, నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు,గంజి వెంకట్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## దసరా తిరిగి ప్రయాణికుల కోసం అదనంగా 500 బస్సులు

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*అక్టోబర్ 3, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్*

:దసరా తిరుగు ప్రయాణికుల కొరకు హనుమకొండ నుండి అన్ని రూట్ లకు అదనంగా 500 బస్సులు ఏర్పాటు చేశామని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించి క్షేమంగా సురక్షి తంగా గమ్యస్థానం చేరాలని అన్నారు. ప్రైవేటు వాహనాలు లో ప్రయాణించి ప్రమాదాలు గురికా వద్దని అన్నారు.ప్రత్యేకంగా దసరా



ప్రయాణికుల కోసం అదనంగా బస్సులు వేసినందున ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని అన్నారు. మహిళలు మహాలక్ష్మి ్మ పథకం అమల్లో ఉన్నందున మహాలక్ష్మి ్మ పథకం ప్రయాణికుల కోసం అదనంగా ఎక్స్ ప్రెస్ బస్సులను వేసామని అన్నారు. దసరా ప్రయాణికుల కోసం శనివారం, ఆదివారం, సోమవారం ఈ మూడు రోజులు రెగ్యులర్ సర్వీసులతోపాటు అదనంగా 500 బస్సులు ఏర్పాటు చేశామని అన్నారు.

## రావణవద దసరా ఉత్సవలలో పాల్గొన్న కె.ఆర్.నాగరాజు జంగా.రాఘవరెడ్డి

*అక్టోబర్ 3 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)*



మడికొండ గ్రామం రామ్ లీలా మైదానంలో 13వ రావణవద దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట శాసనసభ్యులు,కె.ఆర్.నాగరాజు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ !! గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా.రాఘవరెడ్డి పాల్గొన్నారు.అనంతరం జంగా.రాఘవ రెడ్డి మాట్లాడుతూ,రావణుడు రామాయణంలోని ఒక పాత్ర మాత్రమే కాదు.. అతన్ని మన సంప్రదాయంలో,అహంకారం,దురాశ, అన్యాయం,అధర్మాలకు ప్రతీకగా భావిస్తారు. అందుకే దసరా రోజున రావణ దహనం చేస్తే. దానిని విగ్రహ నాశనం కింద చూడరు. రావణ దహనం చెడును పూర్తిగా అంతం చేయడానికి చిహ్నంగాపరిగణిస్తారు.అందుకే దీనిని దహనం అని పిలుస్తారు.దహనం అంటే అగ్ని పవిత్ర శక్తితో ఏదైనా ప్రతికూల అంశాన్ని నాశనం చేయడమే అనిఅన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ విజయదశమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన విజయాలని ప్రసాదించాలని దుర్గామాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరి జీవితలతో వెలుగులు నింపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల.రాజు యాదవ్ ,సీనియర్ కాంగ్రెస్నాయకులు,కార్యకర్తలు,మడికొండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ్కమహాత్మాగాంధీ జయంతి వేడుకలు

*పరకాల అక్టోబర్ 3 (ప్రభాత వార్త)*

పరకాల మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో పురపాలక సంఘ కార్యాలయంలో మహాత్మాగాంధీ 156వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భముగా బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ సుష్మ మాట్లాడుతూ భారత జాతిపిత, అహింసా ఉద్యమ నాయకుడు, మహాత్మా గాంధీ పుట్టిన రోజును స్మరించుకొని ఆయన అహింసా మార్గం, స్వాతంత్ర్య పోరాటం, విలువలను గుర్తు చేసుకున్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క పౌరుడు విధిగా పర్యావరణ, పరిశుభ్రత, పరిరక్షణ కై కృషి చేయాలని, స్వచ్ఛ పరకాల సాధనకై పురపాలక సంఘానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....గాంధీ జయంతి పురస్కరించుకొని గురువారం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల మైదానంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. భారత జాతిపిత మహాత్మాగాంధీ స్వాతంత్ర్య సమర యోధుడుగా, అహింసావాదిగా, యావత్ భారతాన్ని ప్రభావితం చేసిన వక్తిత్వం కలిగిన వారు గాంధీ అని కొనియాడారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి

*అక్టోబర్ 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను మాట్లాడ ుతూ మన జాతిపిత గాంధీ దేశ ప్రజల కోసం చేసిన సేవలను, ఇచ్చిన సూచనలను వివరంగా వివరించడం జరిగింది. ముఖ్యంగా స్వతంత్ర ఉద్యమంలో గాంధీ పాటించిన సత్యం ,అహింస విధానాల గొప్పతనాన్ని వివరించడం జరిగింది. మరియు రాజ్యాంగ రచనలో కూడా గాంధీ పలు సూచనలను పరిగణలోకి తీసుకొని స్థానిక సంస్థల అధికారాలు మరియు వాటి ప్రాముఖ్యత ఏ విధంగా గ్రామస్థాయి అభివృద్ధికి తోడ్పడుతుందో వంటి విషయాలు పరిగణనలోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కూడా గాంధీ చూపిన మార్గంలో ప్రయాణికులే దేవుళ్ళు అనే నినాదంతో ముందుకు వెళ్లడం వల్లనే ఇంత సుదీర్ఘకాలం విజయవంతంగా ప్రస్థానం కొనసాగిస్తుందని, గాంధీ చెప్పినట్లుగా ఆర్టీసీ సిబ్బంది అందరూ నిత్య జీవితంలో సత్యం, అహింస, ధర్మ మార్గంలో నడిచి వ్యక్తిగతంగా అదేవిధంగా వృత్తిపరంగా ఉన్నతంగా అభివృద్ధి చెంది ఎల్లవేళలా సంస్థ పురోగతికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశరాజు భాను కిరణ్, పిఓ డి. సైదులు, రీజనల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## టేకులగూడెంలో పలువురి మృతుల కుటుంబాలను పరామర్శించిన జంగా.రాఘవరెడ్డి

*అక్టోబర్ 3 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)*

కాజిపేట్,టేకులగూడెం గ్రామంలోని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పొన్నాల.సదానందం,కొట్టే వసంత మరణించగా,విషయం తెలుసుకున్న తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్!!గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా.రాఘవరెడ్డి వారి,వారి ఇళ్లకు కాంగ్రెస్ నేతలతో కలిసి,వెళ్ళి,బాధితకుటుంబాలను,పరామర్శించారు.చనిపోయిన వారి చిత్రపటాల వద్ద తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ !! గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా.రాఘవరెడ్డి, పూలు,వేసి,నివాళులర్పించారు.ఆయా కుటుంబాలకు ఎల్లవేళలాఅందుబాటులో,ఉంటానని,అధైర్యపడొద్దని,ఆర్థిక సహాయం అందించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగ్రామస్తులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## దుర్గ మాత కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జంగా.సుజాత రెడ్డి

*అక్టోబర్ 3 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)*

కాజిపేట్ 63 డివిజన్ శివశక్తి యూత్ ఆద్వర్యంలో నిర్వహించిన దుర్గ మాత కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న శ్రీమతి జంగా.సుజాత రెడ్డి, దుర్గ మాత కళ్యాణ మహోత్సవం అనేది దుర్గాదేవిని పెళ్లి చేసుకునేందుకు జరిగే ఒక వేడుక, ఇది దుర్గాదేవికి అంకితం చేయబడిన ఒక పండుగ.!!దుర్గమాతకు బలం,శాంతి,శ్రేయస్సును ప్రసాదించమని కోరుతూ ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు.ఈ కళ్యాణ మహోత్సవం నవరాత్రుల సమయంలో లేదా దుర్గాదేవికి సంబంధించిన ఇతర పవిత్ర దినాలలో,నిర్వహించబడుతుంది,దుర్గమాత కథలు,పాటలు,భక్తి గీతాలతో,భక్తులు తమ భక్తిని చాటుకుంటారు.అన్నారు.కాజిపేట్ 63 డివిజన్, ప్రజలు సుఖ సంతోషాలతో,ఆనందంగాఉండాలని దుర్గామాతను మనసారా,కోరుకున్నారు.అనంతరం భక్తులతో కలసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్,నాయకులు,ఎం.డి.మహమూద్ద్ పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా విజయదశమి వేడుకలు

**రంగలీల మైదానంలో 70 అడుగుల రావణ ప్రతిమ దహనం**

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండ సురేఖ, శాసనమండలి ఉపసభాపతి బండ ప్రకాష్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి**



**వరంగల్ బ్యూరో ,2 అక్టోబర్, ప్రభాత వార్త**

వరంగల్ నగరంలోని ఉర్స్ రంగాలీలా మైదానంలో గురువారం సాయంత్రం నిర్వహించిన దసరా సంబరాలు అంబరాన్నంటాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిధులుగా హాజరైన శాసనమండలి ఉపాసభాపతి బండ ప్రకాష్,నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డిసిపి సలిమాలతో కలసి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ ఆటోమెటిక్ స్విచ్ ఆన్ చేసి , రావణ వధ, దసరా వేడుకలను ప్రారంభించారు.దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, జనరల్ సెక్రెటరీ మేడిది మధుసూదన్, ట్రస్ట్ చైర్మన్ కోటేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పది తలలతో కూడిన 70 అడుగుల రావణ ప్రతిమ దహన ఘట్టం నేత్రపర్వంగా జరిగింది. మిరుమిట్ల గొలుపే వెలుగుల్లో బాణసంచా పేలుళ్లతో ప్రాంగణమంతా మార్మోగింది. అంతకుముందు కరీంబాద్ రామస్వామి గుడి నుండి సీతారామాంజనేయ, లక్ష్మణుడి విగ్రహాలను రథంపై ప్రతిష్టించి వేలాది మంది వెంటరాగా, కోలాటం డప్పు చప్పుళ్ళు, వాయిద్యాలు భజనలు నృత్యాల నడుమ రంగలీల మైదానికి చేరుకున్నారు. అనంతరం షమీ పూజ, పాలపిట్ట దర్శనం నిర్వహించారు.వేడుకల్లో పేరిణి శివతాండవం, కూచిపూడి నృత్యాలు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, రాణిరుద్రమ్మ, జానపద గేయాలు తెలంగాణ ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యువతి యువకులు కేరింతలు కొడుతూ సంబరాల్లో మునిగితేలారు.చెడుపై విజయం సాధించిన రోజునే ప్రజలు విజయదశమిగా జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తోందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. వేడుకలకు ప్రారంభించిన మంత్రి దసరా విశిష్టతను గురించి కులంకశంగా వివరించారు. రంగలీలా మైదానంలో భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం, గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడంపై మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నగర నలుమూలల నుండి వచ్చిన ప్రజలకు ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మంత్రి, నగర మేయర్ తో కలసి రంగశాయిపేట, కొత్తవాడ, తోట మైదానం ఆప్రాంతాలలో జరిగిన సంబరాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పోశాల పద్మ, ముష్కమల్ల అరుణ, జలగం అనిత, స్థానిక ప్రజాప్రతినిధులు, జిడబ్ల్యూఎంసీ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతకు స్ఫూర్తి గుంటక నరసయ్య పంతులు సేవలు

**కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్**

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**




ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, కవి గుంటక నరసయ్య పంతులు ఉద్యమ నేపథ్యం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఓబీసీ జనరల్ సెక్రెటరీ ఆచార్య గడ్డం భాస్కర్ కొనియాడారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో ఆయన చేసిన సమాజ హిత సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. నరసయ్య పంతులు 122వ జయంతి వేడుకలను ఓబీసీ హనుమకొండ ర్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బీసీ చేనేత వర్గానికి చెందిన ఈ నాయకుడి చరిత్రను నేటి యువతకు స్ఫూర్తిగా అందించాలనే సంకల్పంతో ఈ వేడుకలను నిర్వహించామని తెలిపారు. నరసయ్య పంతులు మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచి, ఖాదీ ఉద్యమానికి మరియు చేనేత ఉద్యమానికి ఎనలేని కృషి చేశారు. చేనేత పారిశ్రామికుల కోసం సహకార సంఘాలను బలోపేతం చేశారు. వీవర్స్ వెల్ఫేర్ ట్రస్టు తన అధ్యక్షతన ఏర్పాటు చేశారు. డెక్కన్ చరక సొసైటీ స్థాపించి పారిశ్రామికులకు ఉపాధి కల్పించారు. ఆయన స్థాపించిన ఖిస్వదేశీ ఖాదీ వస్త్రాలయంఖి నేటికీ కోఠి బజారులో ఆయన వారసులచే నడపబడుతోంది. పద్మశాలి కులంలో జన్మించిన నరసయ్య పంతులు పద్మశాలి సమాజ వికాసానికి, చేనేత ఉద్యమానికి, విద్యారంగానికి నిరంతరం పాటుపడిన మహోన్నత భావాలు గల వ్యక్తి అని కొనియాడారు. భారత స్వాతంత్ర ఉద్యమంతో పాటు, తెలంగాణలో వెట్టి చాకిరి నిర్మూలన ఉద్యమంలో, అలాగే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఆయన కీలకపాత్ర పోషించారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి కొండంత అండగా నిలిచారు. ప్రతి ఉద్యమ కార్యక్రమంలో బాపూజీకి చేదోడు వాదోడుగా ఉంటూ, కింగ్ మేకర్‌గా చరిత్రలో తన పేరును సుస్థిరం చేసుకున్నారు. పద్మశాలి ప్రతిభను సమాజ సేవకు వినియోగించుకోవాలని లోతైన అధ్యయనం చేసిన పంతులు ఖిభృగ్వాదుల ప్రభావం అను గ్రంథంఖి రచించి కుల బంధువులను ఏకతాటిపైకి నడిపించారు. ఆయన అఖిల భారత పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడిగా యువతను ఏకం చేశారు. ఇతర రాష్ట్రాలకు (ముంబై, సోలాపూర్, సూరత్ వంటి నగరాలు) ఉపాధి కోసం వలస వెళ్లిన తెలుగువారి కోసం తెలుగు మీడియం పాఠశాలలను స్థాపించారు. పేద, మధ్యతరగతి పద్మశాలి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని, ఉన్నత పదవుల్లో రాణించాలని ఉద్దేశంతో వసతి గృహాలను ఏర్పాటు చేశారు. విద్యార్థుల కోసం శాశ్వత నిధి ఏర్పాటు చేసి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించిన మొట్టమొదటి దానకర్త ఆయనే అని భాస్కర్ పేర్కొన్నారు. తన జీవిత కాలంలో చేసిన సామాజిక కార్యక్రమాలకు గుర్తింపుగా నరసయ్య పంతులుని ఖియువక కిషోర మణిఖి, ఖిచేనేత ఉద్యమ పితామహాఖి వంటి బిరుదులు వరించాయి. ఆయన చరిత్రను ఒక పాఠ్యాంశంగా పరిగణించి, నేటి తరం భవిష్యత్ తరాలకు భరోసానిచ్చే విధంగా మెలగాలని ఓబీసీ కోరుకుంటుంది. ఈ కార్యక్రమంలో ఓబీసీ బాధ్యులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాప్ పై పోలీసుల దాడి

**భీమదేవరపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

గట్ల నర్సింగాపూర్ లో బెల్ట్ షాప్ పై పోలీసులు దాడి చేశారు. స్థానిక ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్ పై తనిఖీ చేయగా అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకుని నిర్వాహకురాలు రాజేశ్వరిపై కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది రైటర్ మోహన్ బాబు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు







# గీసుకొండ లో ప్రశాంతంగా దసరా ఉత్సవం

**ప్రభాతవార్త గీసుకొండ**



గీసుకొండ మండలంలో స్థానికంగా జరిగిన దసరా ఉత్సవం బొడ్రాయి దగ్గర జరిగింది. ఈ ఉత్సవం నూతనంగా బాధ్యతలు చేపట్టిన పోలీస్ ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్ పర్యవేక్షణలో అనిల్ కుమార్ ఎస్సై మరియు పదిమంది పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో మండలములోని ప్రజలు, గ్రామ పెద్దలు, అన్ని పార్టీల నాయకుల సమక్షంలో "పసుల శివన్నారాయణ" సొరకాయను కొట్టి ఖిదసరా ఉత్సవాన్నిఖి ప్రశాంతంగా ముగించారు. ఎందుకంటే ఈరోజు ఖిగాంధీ జయంతిఖి జీవ హింస చేయకూడదు కాబట్టి గొర్రెను కొట్టలేదు. గాంధీ జయంతి కాకపోతే శాలివాహన కులస్తుడైన ( కుమ్మరి) ఖికందికొండ చంద్రమోళి ఖి గొర్రెను కొట్టి విజయదశమిని విజయవంతంగా పూర్తి చేసేవారు. గీసుకొండ మండలం అత్యంత రాజకీయ ప్రాబల్యం ఉన్నటువంటి మండలం అని అందరికీ తెలిసిన విషయమే, ఈ మండలంలో ఎప్పుడూ ఏదో గొడవ జరుగుతది. కానీ" విజయదశమి "మాత్రం ప్రశాంతంగా అందరూ హర్షించే విధంగా జరిగింది. ఇలా జరగడం వల్ల మండలంలోని ప్రజలంతా సంతోషపడ్డారు. మునుముందు కూడా విజయదశమి ఈ విధంగానే అందరి సమక్షంలో అందరూ ఆనందంగా ఉండేటట్టు జరగాలని కోరుకున్నారు.

# ఎన్నికల సహాయక కేంద్రం ఏర్పాటు

## వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ బ్యూరో,3 అక్టోబర్, ప్రభాత వార్త**

వరంగల్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, ఏదైనా అసౌకర్యం కలిగితే ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లాలో జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ లకు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతం చేయడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఎన్నికల సంఘం జారీ చేసినటువంటి నియమ నిబంధనలు ఉల్లంఘించిన/ అతిక్రమించిన అనగా డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ వంటివి ఎన్నికల ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సహాయక కేంద్రంటోల్ఫ్రీ నంబర్ 18004253424, 9154252936, 0870 2530812 నెంబర్లకు తెలియజేసినచో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రత్యేక హెల్ప్ డెస్క్ కు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పుష్పలత నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, హెల్ప్ డెస్క్ లో సిబ్బంది 24 గంటలు 3 షిఫ్ట్ లలో అందుబాటులో ఉంటారని, ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదు/ సమస్య ఉన్నట్లయితే పైన తెల్పిన టోల్ఫ్రీ నంబర్, హెల్ప్ డెస్క్ నెంబర్లకు తెలియజేయాలని కోరారు.ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించుటకు జిల్లా ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.

## జిల్లావ్యాప్తంగా ఘనంగా దసరా పర్వదిన వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన దసరా పర్వదిన వేడుకలను గురువారం జనగామ జిల్లాప్రజలు ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ప్రతీ ఇంటి గుమ్మాలు బంతిపూలు, మామిడాకు తోరణాలు కట్టి అలంకరించగా, ఆలయాలలో వాహనాలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. వాడ వాడన పెద్దలు పురోహితుల సమక్షంలో జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి ఒకరినొకరు జమ్మి పంచకుని అలైబలై తీసుకుంటు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా జనగామ జిల్లా పోలీస్‌స్టేషన్‌లో దసరా పండుగ సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించారు. సీఐ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధ పూజకు జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పండరిచేతన్ నితిన్, ఎస్ఐలు భరత్, రాజేష్ కుమార్, చెన్నకేశవులు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా బతుకమ్మకుంటలో నిర్వహించిన దసరా పర్వదినం వేడుకలు హుషారుగా సాగాయి. ఈ సందర్భంగా రావణసుర దహనం కార్యక్రమంలో తారాజువ్వల వెలుతురులో మైదానాలన్నీ మిరుమిట్లు గొలిపాయి. అధికసంఖ్యలో ప్రజలు పాల్గొని వేడుకలు తిలకించారు. ఈకార్యక్రమానికి బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి పాల్గొని రావణవధను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.





## జిల్లాకేంద్రంలో ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

*జనగామ టౌన్, అక్టోబరు 3 ప్రభాతవార్త :*

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువారం గాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ అధికారులతోపాటు ఇతర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా దసరా పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. అలాగే గాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ బెన్షలోమ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీవెల్ఫేర్ అధికారి రవీందర్, డీపీఆర్వో శ్రీనివాస్ లతోపాటు కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జాతి పీత మహాత్మా గాంధీ జీ గారి జయంతి సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి అదేశాల మేరకు జనగామ జిల్లా కేంద్రంలో బాపు విగ్రహానికి బాపు ఆశయాలు కొనసాగించాలని వారికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జనగామ కాంగ్రె పార్టీ నాయకులు..,



## పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా ఆయుధపూజ

*బచ్చన్నపేట, అక్టోబరు 3 ప్రభాతవార్త :*

విజయదశమి పండుగను పురస్కరించుకొని శుక్రవారం బచ్చన్నపేట



పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఎస్సై హమీద్ ఆధ్వర్యంలో ఆయుధపూజ, దుర్గామాత అమ్మవారి పూజతో పాటు, ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్లో పనిచేసే సిబ్బందికి శమీపత్రాలను అందజేసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శామీర్‌పేటలో ఘనంగా దసరా పండుగ వేడుకలు

*జనగామ టౌన్, అక్టోబరు 3 ప్రభాతవార్త :*

జనగామ మండలం శామీర్‌పేట గ్రామంలో గ్రామ ప్రజలు దసరా పండుగ



వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా జమ్మిచెట్టువద్దకు వెళ్లి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, గ్రామపెద్దలు, వివిధ కులసంఘాల నాయకులు, యూత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిడిగొండలో ఘనంగా దసరా సంబురాలు

*రఘునాథపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామంలో శుక్రవారం దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దుర్గామాత పూజ అనంతరం జమ్మిచెట్టు దగ్గరకు వెళ్ళి ప్రత్యేక పూజలు చేశారు. జమ్మి తెంపుకుని ఒకరినొకరు అలయ్ బలయ్ చేసుకుంటూ సందడి చేశారు. చిన్నపిల్లలు, పెద్దల ఆశీర్వచనాలు తీసుకున్నారు.



# జనగామ వార్త

## రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా ఆయుధపూజ

*రఘునాథపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త :*

విజయదశమి పండుగను పురస్కరించుకొని శుక్రవారం రఘునాథపల్లి



పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ రూరల్ సిఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై దుర్గామాత అమ్మవారి పూజతో పాటు, ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బందికి శమీపత్రాలను అందజేసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ కట్టమల్లు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి తరంకోసం గాంధీమార్గం అనుసరణీయం

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 3 ప్రభాతవార్త :*

"నేటి తరంకోసం గాంధీ మార్గం అనుసరణీయం" అని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలో "జాతిపిత మహాత్మా గాంధీ" జయంతి సందర్భంగా, అక్టోబర్ 2వ తేదీన నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, గాంధీ చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళి అర్పించారు. "శాంతికామక దేశం భారత్ దేశం" అని అన్నారు. గాంధీ సిద్ధాంతాలు ఈనాడు ప్రపంచానికి అవసరమని చెప్పారు. హింస ద్వారా ఏది సాధించలేమన్నారు. అహింస మాత్రమే సర్వదా శ్రేయస్కరం" అన్నారు. అదే విధంగా భారత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కూడా ఆయన చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అభివృద్ధి అధికారి ఆచార్య వాసుదేవ రెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పి. శ్రీనివాస్, వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్. పి. రాజ్ కుమార్, గణిత శాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు ఆచార్య పి. మల్లారెడ్డి, ఆచార్య బి. వెంకట్రాం రెడ్డి, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోల శంకర్ పాల్గొనగా, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల సమన్వయకులుగా వ్యవహరించారు.



# తండాలలో రాజకీయ పరిపాలన స్వస్తి పలకిలా రిజర్వేషన్లు

నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త

తండాలలో రాజకీయ పరిపాలనకు స్వస్తి పలకడం కోసమే స్థానిక సంస్థల రిజర్వేషన్లని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్లలో అనేక తప్పులు తడకలు ఉన్నాయన్నారు. 500 జనాభా కలిగిన తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించాలని తద్వారా తండాలలో మౌలిక సదుపాయాలు వసతులు సైడ్ డ్రైనేజీలు స్ట్రీట్ లైట్లు రోడ్లు రవాణా వైద్య విద్య అనేక రంగాలలో మౌలిక సదుపాయాలు ఉంటాయని లంబాడీలు రాజకీయంగా అభివృద్ధి చెందుతారని ఏకైక లక్ష్యంతో లంబాడి హక్కుల పోరాట సమితి మేమెంత మంది మాకంత వాటా 500 జనాభా కలిగిన తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను తండాలలో మేమే సర్పంచులం మేమే వార్డు మెంబర్లు పరిపాలన మా చేతిలో ఉంటది అని అనేక సంవత్సరాలుగా



వివిధ ప్రభుత్వాలతో కొట్లాడి తండ పంచాయతీలను సాధించుకున్నాం కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొన్న విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్ చూస్తే పూర్తిగా గిరిజన వ్యతిరేకంగా గిరిజనులను రాజకీయంగా భూస్థాపితం చేయడం కోసమే జరుగుతుందని భావిస్తున్నాం ఇప్పుడిప్పుడే రాజకీయంగా అడుగు ముందుకు వేస్తున్నటువంటి క్రమంలో లంబాడీలను రాజకీయంగా అనగా తొక్కాలని ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుంది తక్షణమే ఎన్నికల షెడ్యూల్ను తండా పంచాయితీలలో ఎస్టీ రిజర్వేషన్లు తప్పనిసరిగా వచ్చే విధంగా సవరణ చేయాలని లేని పక్షంలో లంబాడి హక్కుల పోరాట సమితి తరపున భారీ ఎత్తున ఉద్యమం చేపడతాం మరియు ఎన్నికల కమిషన్ ఆఫీస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. తండా పంచాయతీలలో పూర్తిస్థాయిలో లంబాడి గిరిజనుల ఓట్లు ఉండంగా ఆ స్థానంలో బీసీ,ఎస్సీ ఎలా రిజర్వేషన్ వర్తిస్తుందన్నారు. ఇలా రాష్ట్రంలో అనేక తండాలలో పంచాయతీలలో మేము నష్టపోతున్నాం అందుకే బేసరత్తుగా తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి ఎన్నికల షెడ్యూల్ సవరణ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో బానోతు లక్ష్మణ్ నాయక్ ధారావత్ భోజ్యా నాయాక్ తేజావత యాకూబ్ నాయక కోర్ర రాజు నాయక్. పాల్గొన్నారు.




## నర్సంపేటలో ఘనంగా దసరా ఉత్సవాలు

నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త



దసరా పండుగను పురస్కరించుకొని నర్సంపేటలో దసరా ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. దసరా రోజున రావణుడిని రాముడు మహిశాసురుడు అనే రాక్షసుడిని దుర్గాదేవి సంహరించడం ద్వారా ధర్మాన్ని రక్షించారనే నానుడితో పాటు చెడుపై మంచి విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారు. ఇది అహంకారం, చెడుపై విజయాన్ని సూచిస్తుంది. అధర్మంపై ధర్మం సాధించిన గెలుపుగా సూచిస్తూ జీవితంలో ఎదురయ్యే అన్ని అడ్డంకులను తొలగిపోవాలని వేడుకుంటు పండుగను ఎంతో సంతోషంగా నిర్వహించుకుంటారు. ఇందులో భాగంగా పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో జమ్మి పూజ నిర్వహించి అనంతరం జంతుబలలి చేసి అంగడి మైదానంలో రావణసుర వద కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. మున్సిపాలిటి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో స్థానిక ఏసీపీ రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కమిషనర్ కాట భాస్కర్, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ పండుగ సందర్భంగా విజేతలకు బహుమంతులను అందజేశారు.

## కుక్కకాటు నిర్లక్ష్యం... యువకుడు బలి

చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త



కుక్క కాటు నిర్లక్ష్యానికి ఓ గిరిజన యువకుడు ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటన మండలంలోని చెన్నారావుపేట గ్రామ శివారు. ఈర్యతండాలో శుక్రవారం నెలకొంది. తండాకు చెందిన గుగులోతు వనిత బద్రుల కుమారుడు రాజ్‌కుమార్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబానికి అండగా ఉండేవాడన్నారు. కాగా ఆరు నెలల క్రితం హనుమాన్ మాలాదారణ సమయంలో కుక్క కాటువేసిందని స్థానికులు తెలిపారు. తొలుత ఆ యువకుడు అశ్రద్ధ చేశాడన్నారు. ఇటీవలనే ఒక్కసారిగా అనారోగ్యానికి గురయ్యాడన్నారు. రెండు రోజులుగా విచిత్ర ప్రవర్తన, అభద్రత భావం, క్షణికావేశం, తీవ్ర బయాందోళనతో ఉన్నాడన్నారు. గురువారం రాత్రి ఆరోగ్య పరిస్థితి విషమంగా మారిందన్నారు. చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజిఎంలో చేర్పించిన వైద్యులు హైదరాబాద్‌కు వెళ్ళారని చెప్పారన్నారు. ఈ క్రమంలో యువకుడు వ్యాది లక్షణాలు అధికమై మృతి చెందాడన్నారు. కాగా చేతికందిన కొడుకు ఇలా అకస్మాత్తుగా మృతిచెందడంతో కుటుంబ సభ్యులు, బందువులు, స్నేహితులు కన్నీటిపర్యంతమయ్యారు. తండాలో విషదచాయలు అలుముకున్నాయి.

**-ట్రాక్టర్స్ ఓనర్స్ యూనియన్ సంతాపం....:** కాగా డ్రైవర్ అయిన యువకుడు అకాల మరణం చెందడంతో ట్రాక్టర్ ఓనర్స్‌యూనియన్ బాధ్యులు తోటి డ్రైవర్లు విచారం వ్యక్తం చేసి అతని మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో యూనియన్ అధ్యక్షుడు గొడిశాల మల్లయ్య, ఉపాధ్యక్షుడు చందు, సభ్యులు వల్ల సదయ్య, పిట్టల అనిల్, రొడ్డ రవి, కుండె కర్ణాకర్, లక్క ఇంద్రయ్య, జిడ్డి రాజు, ప్రవీన్, బాబు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో దొంగతనం

ఖానాపురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని దబ్బీర్‌పేట పాఠశాలలో గదుల తాళాలను పగుల కొట్టి బ్యాటరీలను దొంగతనం చేసిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం దసరా సెలవుల సందర్భంగా పాఠశాలలకు సెలవులు ఇవ్వగా గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాలాలను పగల గొట్టి ఆరు బ్యాటరీలను దొంగలించినట్లు తెలిపారు. వీటివిలువ సుమారు 30వేల దాక ఉంటుందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయుడు అజ్మీర మదన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## బందోబస్తు కోసం వచ్చిన సిఐని బాధ్యున్ని చేయడం తగదు

### -కాంగ్రెస్ నాయకుడు పాలాయి రవికుమార్

నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త

దసరా ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలో జరిగిన దసరా ఉత్సవాలలో ఎలాంటి గొడవలు జరుగకుండా బందోబస్తు నిర్వహించిన స్థానిక సిఐ రఘోత్తంరెడ్డిని జంతుబలికి కారకున్ని చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకుడు, సొసైటి మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాల సందర్భంగా గొడవలు జరిగే అవకాశం ఉన్నందున బందోబస్తులో భాగంగా సీఐ రఘుపతిరెడ్డి ఉత్సవ కమిటి సూచన మేరకు వచ్చాడన్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్ని కులాలకు చెందిన పెద్దల సూచనల మేరకే బందోబస్తుకు పిలిపించామన్నారు. గాంధీజయంతిని పురస్కరించుకొని జంతుబలి ఎలా చేస్తారని కొంత మంది రాజకీయ నాయకులు తమ స్వార్థ్య రాజకీయాల కోసం సీఐని బలి చేయడం సరికాదన్నారు. ఇట్టి విషయాన్ని పండుగ రోజు ప్రచారం చేయించిన వారు సుక్క ముక్కా ముట్టుకోకుండా ఉన్నారా అని విమర్శించారు. ఇలాంటి వారికి రాభోయే రోజుల్లో తగిన గుణపాటం చెప్పక తప్పదన్నారు.

## జనసేన రాష్ట్ర నాయకున్ని కలిసిన మేరుగు శివకోటి

నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త



జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా నూతనంగా నియమించబడిన శ్రీరామ్ తాల్లూరిని నర్సంపేట నియోజకవర్గ జనసేనా పార్టీ ఇంచార్జి మేరుగు శివకోటి శుక్రవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా శివకోటి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పాల్వంచ ప్రాంతానికి చెందిన సినీ నిర్మాత సాఫ్ట్‌వేర్ సంస్థల యజమానిగా ఉంటూ జనసేనా పార్టీ తెలంగాణ రాష్ట్ర విభాగంలో క్రియా శీలకంగా వ్యవహరించడం ఎంతో ముఖ్యమన్నారు. రాష్ట్రంలో జనసేనా పార్టీలోని ముందుకు తీసుకెళ్లడంలో ఎంతో ఉత్సాహం చూపుతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆయనతో పాటు రాష్ట్ర నాయకులు దామోదర్‌రెడ్డి, సురేష్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## వైభవంగా సాగిన దసరా వేడుకలు

చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త



దసరా పర్వదిన వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా కుల, గ్రామ పెద్దల సమక్షంలో వేడుకలు నిర్వహించారు. తెలంగాణలో అత్యంత వైభవంగా జరుపుకునే ఈ వేడుకలు గ్రామాల్లోని గ్రామ దేవతల వద్ద సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. చెడుపై మంచి జరిగిన విజయానికి సూచికగా పూజలు నిర్వహించారు. అనంతరం వేడుకల అనంతరం జమ్మిచెట్టు వద్ద పూజలు చేపట్టారు. కాగా స్థానిక పోలిస్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. అలాగే గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయన ఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు చేపట్టారు.అలాగే పలు గ్రామాల్లో రావణసుర విగ్రాహాన్ని ఏర్పాటు చేసి కాల్చి వేశారు.

**ఖానాపురంలో....:** దసరా పర్వదినం సందర్భంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సాయంత్రం సమయంలో జమ్మిపూజ, రావణసురవద పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

## ఎన్ఆర్ఐ ఔదర్యం

### -నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబమైన భూపతి శ్రీదేవి రాజశేఖర్‌లకు ఎన్ఆర్ఐ గౌడిశెట్టి సాయిమనీష్ రూ.50వేలు ఆర్థిక సహాయం అందించారు. ఇట్టి నగదును సాయిమనీష్ తండ్రి స్వర్గీయ విరూపక్షం జ్ఞాపకార్థం తన తల్లి లావణ్య సహకారంతో అందించారు. సాయిమనీష్ అమ్మమ్మ తాతలు మల్యాల రాజయ్య సరళలతో పాటు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు సింగిరికొండ మాధవశంకర్ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఆయిల్ ఫామ్ ఇండస్ట్రీ నిర్మాణానికి శంకుస్థాపన

**ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**



**చిట్యాల, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు సాధించవచ్చు అని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని నైన్ పాక గ్రామంలో సువేన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో నిర్మించనున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి విజయదశమి సందర్భంగా గురువారం భూమి పూజ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ మాజీ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి లు హాజరై మాట్లాడారు. రైతులందరికీ అందుబాటులో ఉండే విధంగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని నైన్ పాకలో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఫ్యాక్టరీ విషయంలో రైతులకు ఎలాంటి అపోహలు వద్దని చెప్పారు. వచ్చే విజయదశమి నాటికి ఫ్యాక్టరీ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఆయిల్ ఫామ్ మొక్కలకు సరియైన ఎరువులతో పాటు, నీటిని సమృద్ధిగా అందించాలని కోరారు. పెట్టుబడులు లేకుండా, ఇతర ఖర్చులు లేకుండా లాభదాయకమైన ఆయిల్ ఫామ్ సాగును పెంచాలని వారు కోరారు. ఆయిల్ ఫామ్ సాగుచేసిన రైతులు, ఇతర రైతులు సాగు చేసే విధంగా వారికి అవగాహన కల్పించాలని కోరారు. పార్టీలకతీతంగా ఆయిల్ ఫామ్ గెలలను కొనుగోలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు కార్యక్రమంలో ఇండస్ట్రీ చైర్మన్ గండ్ర గౌతంరెడ్డి, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, ఇతర మండలాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రూ 86 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చిట్యాల, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**



మండలంలోని నైన్ పాక గ్రామానికి చెందిన మండ కళ్యాణి, మొ కిడి రాజయ్య లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం బాధితులకు అందజేశారు. రాజయ్య, కళ్యాణి లు అనారోగ్యం బారిన పడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో రూ 86 సీఎం సహాయ నిధి నుండి మంజూరు చేశారు. ఈ మేరకు వారి ఇంటికి వెళ్లి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టెకోళ్ల రాజు, నాయకులు నాగుల సాంబయ్య, యాదండ్ల గట్టయ్య, సావంటి రవి, తొట్ల రవి, మెరుగు తిరుపతి, కొప్పుల తిరుపతి, రత్న తిరుపతి, కంకణాల భాస్కర్, గుండు నరేష్, ఖైరిక రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మానేరు వాగులో వ్యక్తి గల్లంతు

**టేకుమట్ల అక్టోబర్ 03 ప్రభాతవార్త:**



టేకుమట్ల మండలంలోని కలికోట పల్లి శివారు మానేరు వాగులో అజ్మీర రాజేందర్ (40) అనే వ్యక్తి గల్లంతు అయినట్లు టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలం గిద్ద ముత్తారం గ్రామానికి చెందిన అజ్మీర రాజేందర్ (40) అనే వ్యక్తి గురువారం పని నిమిత్తం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి వెళ్తున్న క్రమంలో మానేరు దాటుతూ లోతైన ప్రాంతంలో గల్లంతయి నీటిలో మునిగిపోయాడని అతనితో పాటు ఓడేడుకు వెళుతున్న పంచిక తిరుపతి రాజేందర్ కుటుంబ సభ్యులకు తెలిపాడని , రాజేందర్ కుటుంబ సభ్యుల దరఖాస్తు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి గల్లంతైన వ్యక్తి కోసం స్థానిక పోలీసు బృందం, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరంగా చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**భూపాలపల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో మరమ్మతులు ఉన్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ విశ్వాస్ రెడ్డి తెలిపారు. ఎల్ బి నగర్, గాంధీ కాలేజీ రోడ్, రెడ్డి కాలనీ, లక్షి ్మ నగర్ ప్రాంతాలలో ఇళ్ళ మీద నుంచి వెళ్తున్న 11కేవీ రామ్ నగర్ లైన్ షిఫ్టింగ్ పనులు చేస్తున్నందున శనివారం ఉదయం 8:30 గంటల నుండి 12:30 గంటల వరకు బస్ స్టాండ్ రోడ్, సుభాష్ కాలనీ, రామ్ నగర్, ఎల్ బి నగర్, రెడ్డి కాలనీ, లక్షి ్మ నగర్, గాంధీ కాలేజీ రోడ్, పాత జంగేడు రోడ్, బానోతు వీధి ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు.

## చేపల కోసం వెళ్లి చెరువు లో పడి వ్యక్తి మృతి



**భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**

రాంపూర్ గ్రామానికి చెందిన నల్లబోతుల అంజన్న అనే మతిస్థిమితం లేని వ్యక్తి మూడు రోజులు ఉదయం చేపలు పట్టడానికి ఇంటి నుండి వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని తమ్ముడు సతీష్ భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. విచారణలో భాగంగా మిస్సింగ్ అయిన వ్యక్తి గురువారం రోజున మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో భీమ్ ఘనపూర్ చెరువులో తెలియడంతో అతని రక్త బంధువులను పిలిపించి బాడీని ఐడెంటిఫై చేయించి పోస్టుమార్టం నిర్వహించి రక్త బంధువులకు అప్పగించడం జరిగిందని భూపాలపల్లి

## పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన నాయకులు

**చిట్యాల, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



విజయదశమి సందర్భంగా మండల కేంద్రంలో గురువారం రాత్రి స్వల్ప గలాట జరిగింది. చింతలపల్లి, చిట్యాల ఒకే గ్రామపంచాయతీ అయినప్పటికీ విజయదశమి ఉత్సవాలను వేరువేరుగా నిర్వహించారు. సరిహద్దుల వివాదం స్వల్పపాటి ఘర్షణకు దారితీసింది. సీఐ మల్లేష్ వాహనం మొగుళ్లపల్లి వైపు వెళుతున్న క్రమంలో కొంతమంది బిజెపి నాయకులు డిజె సప్పులకు నృత్యాలు చేస్తూ దానికి అడ్డంగా నిలిచారు. డీజే వాహనం తాళాలు తీసుకొని నృత్యాలు చేశారని ప్రత్యక్ష శాశ్వత తెలిపారు. దీంతో ఆగ్రహించిన సిఐ మల్లేష్ పరిస్థితిని గమనించి, ఎస్సై శ్రావణ్ కుమార్ కు సమాచారం అందించారు. ఎస్సై తమ సిబ్బందితో బయలుదేరి పరిస్థితిని శాంతింప చేయడానికి ప్రయత్నించారు. ఈ గ్రామంలో బిజెపి నాయకులు ఎస్సై శ్రావణ్ కుమార్, చింతలపల్లి గ్రామ వ్యక్తులు వాగ్వాదానికి దిగారు. పరిస్థితిని గమనించిన పోలీసులు అందరినీ సయోధ్య చేసేందుకు ప్రయత్నాలు చేశారు. కొంతమంది కానిస్టేబుళ్లు తమపై దురుసుగా ప్రవర్తించారని, అందుకు బాధ్యులైన వారు క్షమాపణ చెప్పాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బిజెపి నాయకులు ఎస్సై శ్రావణ్ కుమార్ పై దురుసుగా ప్రవర్తించి, గలాట సృష్టించారని స్థానిక ప్రజలు చెబుతున్నారు. రెండు గ్రూపుల మధ్య తగాదాను పరిష్కరించి, విజయదశమి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీసులు సూచించారు. అయితే ఎస్సై పై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ఎస్సై శ్రావణ్ కుమార్ ను వివరణ కోరగా తమపై ఎవరు దుర్గా ప్రవర్తించలేదని వివరణ ఇచ్చారు. ఈ విషయంలో పోలీసుల పై బిజెపి నాయకులు ప్రవర్తించిన తీరు సరైంది కాదని, స్థానిక గ్రామస్తులు చెప్పడం విశేషం.



## పోలీస్ స్టేషన్ లో ఘనంగా ఆయుధ పూజ

**చిట్యాల, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విజయదశమి సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ మల్లేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత సన్నిధిలో ఆయుధాలను పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. సెకండ్ ఎస్ఐ హేమలత, థర్డ్ ఎస్సై ఈశ్వరయ్య, ఏఎస్ఐ లు సమ్మిరెడ్డి, మధుసూదన్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## గీత కార్మికుని పరామర్శించిన నాయకులు

**టేకుమట్ల అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

నేడు తాటి చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడగ తీవ్రగాయాలైన భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన. నేరెళ్ల తిరుపతి గౌడ్ ను. సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుంచి పడి తీవ్ర గాయాలైనయి. నేరెళ్ల తిరుపతి గౌడ్ ను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన అన్నారు.భవిష్యత్తులో గీత కార్మిక వృత్తిని కొనసాగించడం చాలా ఇబ్బంది అవుతుంద ఆయన ఆవేదం వ్యక్తం ఈ కార్యక్రమంలో నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, కాసాగాని బిక్షపతి గౌడ్, నేరెళ్ల కుమార్ స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ**

**జిల్లా కార్యదర్శి.గౌని ఐలయ్య**



**బయ్యారం, ప్రభాత వార్త, అక్టోబర్ 3.**

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య ప్రజలను కోరారు.సుద్ధరేవులో కామ్రేడ్ పూనెం చిన్న లింగన్న అధ్యక్షతన జరిగిన జరిగిన ఎన్నికల జనరల్ బాడీ లో వారు పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో దోపిడివర్గ, అవకాశవాద రాజకీయ పార్టీలను ఓడించి చిత్తశుద్ధి కలిగిన ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ అని, ప్రజలను ప్రలోవబెట్టి ఓట్లను దండుకొని ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిన వాళ్ల నేడు ఓట్ల కోసం ప్రజలను మోసం చేసే హామీలతో ముందుకు వస్తున్నారని,వాటిని ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు నమ్మి మోసపోవద్దని అన్నారు.ఎన్నో త్యాగాలు చేసి ఆదివాసి పేద ప్రజలకు లక్షలాది ఎకరాలు భూములు సాధించి పెడితే, ఆ భూములను గుంజుకొని బ్రతుకు లేకుండా చేసిన పార్టీ ఒకవైపు, ఆరు గ్యారంటీలో హామీలు ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసిన పార్టీ మరోవైపు ఓట్ల కోసం వస్తున్నాయని వారు చెప్పే మాటలు నమ్మి మరొకసారి మోసపోవద్దని వారు అన్నారు.మోసం చేసి ఓట్లను దండుకోవడమే తప్ప,పదవులు పొందటమే తప్ప పేద ప్రజల కష్టాలను ఏనాడు పట్టించుకోలేదని వారు విమర్శించారు.నిస్వార్థంగా,ప్రజల గొంతు గా ఉన్న న్యూ డెమోక్రసీ పార్టీ అభ్యర్థులను గెలిపించి, ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల పరిష్కారంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని, వారిని గెలిపించుటకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించి,మీయొక్క ఓటును సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ జనరల్ బాడీ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, మోకాళ్ళ మురళీకృష్ణ, డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ సూర్యం లు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఊకె పద్మ, యాకన్న, పూనెం భిక్షం,తుడుం వీరభద్రం, తోకల వెంకన్న, నేతకాని రాకేష్,చింతా వెంకన్న, స్వర్ణపాక రాంబాబు, తొగరు కొమరయ్య, గంగారం బిక్షం, బానోత్ నరసింహ, మేకపోతుల నాగేశ్వరరావు, ఏపూరి వీరభద్రం, భగవాన్, గుండెబోయిన లింగమల్లు, దొడ్డి తిరుమలేష్, దేవి రెడ్డి, రామచంద్రుల మురళి, చందు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# బిపి మందులు ప్రతిరోజు వేసుకోవాలి

# పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి

**సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డేపల్లి శ్రీనివాస్**

**మహబూబాబాద్ టౌన్ నవంబర్3. ప్రభాత వార్త.**



మున్సిపాలిటీ పరిధిలోస్థానిక ఆమ్ బెస్తా బజార్ యుపిఎస్సి నిర్వహించిన బీపీ పరీక్షలను పరిశీలించి వచ్చిన ప్రతివారికి బీపీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేయాలని కోరినారు అలాగే వచ్చిన వెంటనే కాకుండా ఒక అరగంట సేపు కూర్చోబెట్టి నిదానంగా బీపీ పరీక్షను నిర్వహించాలని సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ తెలిపారు.అలాగే మందులను పరిశీలించి ఎక్స్పైరీ దగ్గరలో మందులు ఉంటే వాటిని వెంటనే యూపీఎస్సీకి పంపించాలని ప్రతి మందులను ఎక్స్పైరీ ఉందా లేదా అనేది నిత్యం చూసుకోవాలని కోరినారు ప్రజలకు అన్ని మందులు అందుబాటులో ఉంచాలని అలాగే షుగర్ మందులు కూడా సమయానికి అందించాలనితెలిపినారు ముఖ్యంగా ఈ సీజన్లో వచ్చే జలుబు దగ్గు జ్వరం మందులను తప్పకుండా అందుబాటులో ఉంచాలని వ్యక్తిగత శుభ్రత పాటించాలని పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏఎన్ఎం లకు ఆశాలకు తెలియజేయడం జరిగిందని వారు కూడా ప్రజలకు హెల్త్ ఎడ్యుకేషన్ చేయాలని కోరినారుఈ కార్యక్రమంలో బెస్త బజార్ ఏఎన్ఎం పద్మావతి ఆశ వర్కర్ జనని తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**గార్ల, అక్టోబర్3 ప్రభాతవార్త:**




గత20 సంవత్సర క్రితం మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయం లో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న 2004 2005 పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై అపూర్వంగా ఆత్మీయంగా కలుసుకున్నారు. శుక్రవారం స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో విద్యను పూర్తి చేసి 20సంవత్సరాలు నిండిన సందర్భంగా శ్రీ కృష్ణ తార ఫంక్షన్ హాల్ లో అపూర్వ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తొలుత విద్యాలయ కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, ప్రిన్సిపాల్ పసుపులేటి రమేష్, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యాలయ కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి విద్య నేర్పిన గురువులు మాధవరావు, యాదగిరి, శ్రీనివాసరావు, రమేష్, మునీర్, విజయలక్ష్మి ్ర, శోభ, కొండలరావు, నజీర్, రాము,లను పూలజల్లులతో మనసారా ఆత్మీయంగా స్వాగతం పలికి పూలతో పాదాభివందనం చేసి, శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీపి గుర్తుగా మెమొంటోలను అందించి గౌరవించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి చదివిన చదువులు మననం చేసుకుంటూ ఏ స్థాయిలో ఉన్న తెలిసి తెలియని చిన్ననాటి బంగారు దశ తిరిగి రాదని తీపి గుర్తులను ప్రస్తుతం ఉన్న స్థాయిని మరిచి విద్యార్థి దశను గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరూ తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు డాన్సులు, పలు ఆటలతో, సంబరాలు చేశారు. అనంతరం గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పూర్వ విద్యార్థులు, తదితరులున్నారు.

# దసరా, జండా ఆవిష్కరణ పండుగ సంబురాలు

**గార్ల, అక్టోబర్3 ప్రభాతవార్త:**



జాతీయ భావాన్ని, జాతి మత సమైక్యాన్ని, దేశభక్తిని మననం చేసుకుంటూ అందుకు చిహ్నంగా గురువారం విజయదశమి రోజున గ్రామ ప్రజలు ప్రముఖులు సమక్షంలో ఆనవాయితీగా వస్తున్న జాతీయ పతాక ఆవిష్కరణ దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విజయదశమి నాడు దేశంలో ఎక్కడ జాతీయ జెండాను ఎగురవేసే ఆనవాయితీ లేని సాంప్రదాయం గార్లలో ఆనవాయితీగా వస్తున్న జెండా ఆవిష్కరణ నేటికీ అమలు జరుగుతుంది. ఒకవైపు సర్పంచుల పదవీకాలం ముగియడం, మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉండటం మూలానా నిబంధనలు, ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ జెండాను ఎగురవేసే అవకాశం లేకపోవడంతో దసరా నాడు జాతీయ జెండా ఎగురువేసే సంప్రదాయంగా వస్తున్న ఆనవాయితీని వదులుకోలేని పరిస్థితుల్లో స్థానిక స్వాతంత్ర సమరయోధుడు తోడిటి కొమరయ్య చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. ప్రముఖులు, విద్యావేత్తలు యువత, ప్రజలు కందునూరి ఈశ్వర్ లింగం, జంపాల వెంకన్న, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, జంపాల విశ్వ గిన్నారపు మురళి తారకరామారావు, నాగరాజు, అజ్మీర వెంకన్న, తోడేటి శ్రీనివాస్, కందునూరు ఉపేందర్, టిటిడి దేవస్థానం జిల్లా ప్రచారమండలి కమిటీ సభ్యులు రాములు నాయక్, చిలక నరసయ్య, వేషమల్ల రాజశేఖర్, అర్చకులు కాందూరి లక్ష్మీ ్మనారాయణ చార్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

**దుర్గామాత విగ్రహం ముందు మహిళల కోలాటం.**

**బయ్యారం,ప్రభాత వార్త,అక్టోబర్ 3.**



బయ్యారం మండల కేంద్రంలోనీ, కోదండరామ దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు శుక్రవారం సంప్రదాయంగా బద్దంగా గంగా ఒడికి సాగనంపారు. మండల కేంద్రంలో నిర్వహించిన శోభయాత్రలో ప్రత్యేక డీజే పాటలు,యువతీ యువకులు ఆటపాటలు,కోలాటాలతో ఆకట్టుకు న్నాయి. ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ కృష్ణారెడ్డి, సెక్రటరీ వెంకటేశ్వ రావు, ఆలయ పూజారి సుదర్శన చార్యులు, మల్లయ్య, ఆలయ ఇంచార్జ్ పేద్ది నేని వెంకటేశ్వరావు,వైఎస్ రెడ్డి,తిరుపతి రావు, మాధవరావు, రాజ గోపాల్ రెడ్డి,గోపి,దినేష్,వెంకటనారాయణ,కత్తి రమేష్, ు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి సాధించాలంటే బిజెపికే పట్టం కట్టాలి

**నిధులు ఇచ్చేది కేంద్రంలో బిజెపి పార్టీ**

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య**

**బయ్యారం, ప్రభాత వార్త, అక్టోబర్ 3**

మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ పోటీలో ముందు వరుసలో ఉంటుందని బిజెపి పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో సంక్షేమ పథకాలను ఆదరించి బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా ప్రభారి యాప సీతయ్య అన్నారు.మండలంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ పల్లె పల్లెకు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచేందుకు ఓటర్లు ఆత్రుత పడుతున్నారని,స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీని ఆదరించి బిజెపి అభ్యర్థులను గెలిపిస్తారని, ధీమా వ్యక్తం చేశారు.భారతదేశంలో ఉజ్వల గ్యాస్ పంపిణీ,ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం,ముద్ర లోన్లు అనేక సంక్షేమ పథకాలు కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు.మండలంలో 12 ఎంపీటీసీలు,ఒక జడ్పిటిసి,29 గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు, ఇతర వార్డు మెంబర్లను బిజెపి పార్టీ నుండి అభ్యర్థులు పోటీలో పాల్గొంటారని ప్రజల ఆదరించి,ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచే విధంగా గ్రామస్థాయిలో అందరూ నడుము కట్టి దేశ సమైక్యత కోసం నడుం బిగించవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర నిధులు ఒక పైసా కూడా నిధులు విడుదల చేయదని గుర్తు చేశారు.రాష్టానికి నిధులు ఇచ్చే పార్టీని ఆదరించాలని మండల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్,నాగరాజు,ఊకె రాంమూర్తి,కోశాధికారి క్రాంతి కుమార్,రాసాల నరేష్,వన్నం రామారావు,రేఖ ఉప్పలయ్య,కురియాల చంద్రయ్య,అడపు జై,నరేష్,దిడ్డి వీరబాబు,జెర్రిపోతుల శ్రీనివాస్,గాంధీ,తదితరులు పాల్గొన్నారు.



## జమాతే హైలథిస్ నూతన కార్యవర్గం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని జమాతే హైలథిస్ నూతన కార్యవర్గం



శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా ఎండి. చాంద్ పాషా, కార్యదర్శిగా అక్బర్ పాషా, ఉపాధ్యక్షులుగా ఎండి. జాఫర్, ఎండి. హైమద్, సహాయ కార్యదర్శిలుగా యూసఫ్, ఇస్మాయిల్, కోశాధికారిగా రాజ్ మహమ్మద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఘనంగా మహాత్మ గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

జాతిపిత మహాత్మా గాంధీ, ఉక్కు మనిషి లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో గల వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం ముందు ఉన్న గాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయులు దేశానికి దేశ స్వాతంత్రం కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. వారి ఆశయాల సాధన కోసం నేటి యువతరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, నాయకులు సారయ్య, శేఖర్, ప్రభాకర్, తిప్పబత్తిని రాజు, నరాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దుర్గామాత ఊరేగింపు... నిమజ్జనం...

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ బస్టాండ్ కూడలి వద్ద, శివాలయం వద్ద శ్రీ రాజరాజేశ్వరి యువజన సంఘం వారి ఆధ్వర్యాలలో ప్రతిష్టాపన చేసిన దుర్గామాతకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం దుర్గామాత మండలాల వద్ద ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గాదేవి వద్దగల లడ్డు వేలంపాట నిర్వహించారు. అదే విధంగా దుర్గామాతల పట్టు వస్త్రములను లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి పట్టు వస్త్రములు అందజేశారు. లబ్ది పొందినవారు దుర్గమాత ఆశీస్సులు వారికి ఎల్లవేళలా కలిగి ఉండాలని కోరుతూ వారికి లడ్డు, పట్టు వస్త్రములు అప్పగించారు. విగ్రహములను గ్రామంలో శోభయాత్రను పలు వీధుల గుండా నిర్వహించి డీజే పాటలతో అధిక సంఖ్యలో భక్తులు, యువతి, యువకులు పాల్గొని నృత్యాలతో, చిన్నారుల కోలాటాలతో గ్రామ వీధుల గుండా దుర్గామాత ఊరేగింపు అంగరంగా వైభవంగా నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అందరూ చల్లగా ఉండాలని దేవి ఆశీస్సులు కోరారు. అనంతరం చెరువు కట్ట వద్ద అమ్మవారికి అభిషేకం చేసి హారతులిచ్చి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులు, శ్రీ రాజరాజేశ్వరి యువజన సంఘం సభ్యులు, భక్తులు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగా వైభవంగా పురవీధుల గుండా దుర్గామాత ఊరేగింపు

**-- భరతనాట్యం చేసిన కళాకారులకు శాలువాతో సత్కారం**

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత సన్నిధిలో చిన్నారులు చేసిన భరతనాట్యం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... అమ్మవారి మండపంలో



భరతనాట్యం చేసిన యువతులకు దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు నాట్య కళాకారులు నందికొండ అధిత రెడ్డి, కొమ్మిడి శాన్విక రెడ్డి లను శాలువాతో సత్కరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వీరలను, కలశం వేలం పాట నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే దుర్గామాత ను నవరాత్రి ఉత్సవాల భాగంగా చివరి రోజునా పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేశారు. దాతలు గుడిపాటి రాంరెడ్డి, వీరారెడ్డి, ముక్క శివ కుమార్, పలువురు ఉత్సవాలకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వగ్రామంలో దసరా వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో గురువారం దసరా వేడుకలు ఘనంగా జరుగగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులతో హాజరై స్వగ్రామమైన వీణవంకలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన తండ్రి పాడి సాయినాథ్ రెడ్డి తో పాటు గ్రామస్తులంతా కలిసి గ్రామ శివారులో గల జమ్మిచెట్టు వద్ద వేద పండితుడు జగదీశ్వర శర్మ వేద మంత్రోచరణల మధ్య పూజ నిర్వహించగా ఆశీర్వాదం పొందారు. అనంతరం తన స్వగృహం వద్ద గల చావడిలో ఎమ్మెల్యే తండ్రి పాడి సాయినాథ్ రెడ్డి ప్రతి ఏటా అన్ని తానై షమీ పూజ నిర్వహించగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కంకణాలు స్వీకరించారు. అక్కడి నుండి స్థానిక హైస్కూల్ లో ఏర్పాటు చేసిన రావణసుర వధను ఎమ్మెల్యే హాజరై రావణునున్ని బాణం తో ఎక్కుపెట్టి పేల్చారు.



## నిజరూప అలంకరణలో భ్రమరాంబిక దేవి

*ఐనవోలు, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో గల శ్రీ మల్లి కార్జున స్వామి దేవాలయ ఆవ రణలో గల శ్రీ భ్రమరాంబికాదే వి ఆలయ అమ్మ వారు నిజ రూప అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విజయ దశ మి (దసరా) పండుగ సందర్భం గా అర్చకులచే నవకలశ స్నప నం, సుగంధ పరిమళ ద్రవ్యము లచే విశేష అభిషేకము, నవశ క్త్యార్చన, శమిపూజ, ఆయుధ పూజ (వాహనపూజలు) త్రిశూ లస్నానం, సామ్రాజ్య పట్టాభిషే కము, నీరాజన మంత్రపుష్పం, తీ ర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అ ర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పు రుషోత్తం శర్మ, విక్రాంత్ వినా యక్ జోషి, అర్చకులు నందనం భాను ప్రసాద్, మధు శర్మ, శ్రీ నివాస్, నరేష్ శర్మ, దేవేందర్ జూనియర్ అసిస్టెంట్ అద్దంకి కిరణ్, అర్చక సిబ్బంది పాల్గొ న్నారు.






## మండలం మొదటి ఎస్సైగా కరుణాకర్

*ఇనుగుర్తి అక్టోబర్ 3 ప్రభాతవార్త*



నూతనంగా ఏర్పడిన మండలంలో నూతన పోలీస్ స్టేషన్ మంజూరు కాగా సెప్టెంబర్ 28న కేసముద్రంలో 2వ ఎస్ఐ గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ఇనుగుర్తి మండల ఎస్ఐగా కరుణాకర్ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాల అరికడతామని దానితో పాటు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఈ వ్ టీజింగ్ పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు అదేవిధంగా ఆపద సమయంలో డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందాలని ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్ఐ తెలిపారు

## అనాధ పిల్లలకు ఆపన్న హస్తం

*ఇనుగుర్తి అక్టోబర్ 3 ప్రభాతవార్త*

గత కొన్ని సంవత్సరాల క్రితం తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు నీడనిచ్చిన తోడును కోల్పోయి అనాధలుగా మారిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది వివరాలలోకి వెళ్తే మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన మలిశెట్టి యాకన్న, శ్రీను ఇద్దరు అన్నదమ్ములు ఉండగా



గత కొన్ని సంవత్సరాల క్రితం తల్లిదండ్రులను కోల్పోయి వారి నానమ్మ అయిన మలిశెట్టి నర్సమ్మ వద్ద ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు కాగా ఇటీవలే మలిచెట్టి నర్సమ్మ వృద్ధాప్యంతో మృతిచెందగా యాకన్న, శ్రీను అనాధలుగా మారారు వారి పరిస్థితి తెలుసుకున్న చిన్న తండా మాజీ సర్పంచ్ జాటోతో అరుణ హరిచంద్ అపన్న హస్తాన్ని అందించి వారికి 50 కేజీల బియ్యాన్ని మరియు కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడి అశోక్ 5వేల రూపాయలు శుక్రవారం అందించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు వారి వెంట మాజీ సర్పంచ్ లు మామిడి శోభన్, బానోతు రామన్న మాజీ ఎంపీటీసీ మాలోత్ మంజుల మంగ్య, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మామిడి భద్రయ్య, మలిశెట్టి రవి, మలిశెట్టి శ్యామ్, మార్కెట్ డైరెక్టర్ రవి నాయక్, మార్క యాకన్న, కొంత వెంకన్న, మామిడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు

# గ్రామగ్రామాన దసరా ఉత్సవాల సందడి

## గూడూరులో అలరించిన రావణవధ వేడుక

*గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త*



మండలంలో దసరా సంబురాలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల ముగింపు తరవాత రెండు రోజులుకు దసరా వేడుకలు జరపుకున్నప్పటికీ మూడు రోజులు కూడా గ్రామాల్లో పండుగ వాతావరణమే కొనసాగింది. దసరా రోజే గాంధీజయంతి అయినప్పటికీ ఆరోజు అహింసాదినంగా పాటించాల్సి ఉన్నప్పటికీ 'తగ్గేదేలే' అన్నట్లుగా జనం చుక్క, ముక్కతో ఎంజాయ్ చేసారు. అధికారికంగా పట్టణంలో వైన్స్ దుకాణాలు, మాంసం దుకాణాలు మూసి ఉన్నప్పటికీ మండల వ్యాప్తంగా మందు, మాంసాహార సేవనం మాత్రం ఆగలేదు. రెండు రోజుల ముందే స్థానిక వైన్ షాపుల్లో సరుకంతా పెద్ద మొత్తంలో అన్ని గ్రామాల్లోని బెల్టు షాపులకు తరలించడంతో మందుకు కరవు లేకుండా పోయింది. ఈ వ్యవహారం ఈ విధంగా ఉండగా ఉదయం పూట దసరా సరదాలు కొనసాగగా సాయంత్రం పూట గ్రామాల్లో బొడ్రాయి పూజలు సాంప్రదాయరీతిలో గ్రామపెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. కంకణాల కోసం పోటీ పడి ధరించారు. దసరా సందర్భంగా గూడూరు మండల కేంద్రంలో కూడా గురువారం సాయంత్రం బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్థానిక అంగడి మైదానంలో నిర్వహించిన రావణాసుర సంహార వేడుకను పట్టణవాసులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి తరలివచ్చిన వేలాది మంది ఉత్సాహంగా తిలకించారు. ఈ వేడుక ఒక దశలో జాతర వాతావరణాన్ని తలపించింది. భారీ వ్యయంతో నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లన్ని చేయగా వేదికపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. మిరిమిట్లు గొలుపుతూ విరజిమ్మిన బాణాసంచా వెలుగులు కనువిందు చేసాయి. ఈ వేడుకల నిర్వహణకు ఆర్థికపరంగా సహకరించిన ప్రతి ఒక్కరిని వేదికపైకి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, జాతీయ ఎస్టీ కమీషన్



సభ్యుడు హుసేన్‌నాయక్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్‌తో పాటు పలువురు దాతలు స్విచ్‌ఆన్ చేయగా రావణాసురుడి భారీ కటౌట్‌ను వీక్షకుల కేరింతల మధ్య బాణాసంచాతో దగ్ధం చేసారు. వేడుకల ప్రారంభానికి ముందు బొడ్రాయి పూజల అనంతరం శ్రీలక్ష్మీ నారాయణస్వామిని ఊరేగింపుగా అంగడి మైదానానికి తరలించి స్వామి ఎదురుగా శమి పూజ నిర్వహించారు. జమ్మి ఆకు కోసం అక్కడున్నవారు పెద్ద సంఖ్యలో పోటీ పడ్డారు. రావణ సంహార ఘట్టం పూర్తయిన తర్వాత స్వామి వారిని ఊరేగింపుగా తిరిగి ఆలయానికి తరలించారు. ఇదిలా ఉండగా పిల్ల దసరా పేరుతో శుక్రవారం రాత్రి గూడూరులోని చంద్రుగూడెం ప్రాంతంలో యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో రావణాసురుడి కటౌట్‌ను బాణసంచాతో దగ్ధం చేసారు.

# నియోజకవర్గ ఏర్పాటుకు సహకరించాలి

*గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త*

వచ్చే సంవత్సరం జరిగే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా గూడూరును అసెంబ్లీ నియోజకవర్గంగా చేయాలని, ఇందుకు ప్రభుత్వాలు సహకరించే విధంగా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్‌కు విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు మండలంలోని ఆయన స్వగృహంలో హుసేన్‌నాయక్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ ప్రాంతానికి చెందిన అన్ని వర్గాలను అభివృద్ధి పరచే విధంగా చూడాలని కోరారు. గతంలో సమితి, తాలూకా కేంద్రంగా కొనసాగిన గూడూరును అసెంబ్లీ నియోజకవర్గంగా మార్చేందుకు అవసరమైన అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. డివిజన్ స్థాయిలో పలు శాఖల కార్యాలయాలను కూడా ఇక్కడ నిర్వహిస్తున్నారని, గూడూరును నియోజకవర్గంగా ప్రకటించి ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందే దిశగా చర్యలు చేపట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయి సానుకూల నిర్ణయం వెలువడేలా కృషి చేయాలని హుసేన్‌నాయక్‌కు విజ్ఞప్తి చేసారు. వినతిపత్రం అందజేసిన వారిలో నియోజకవర్గ సాధన సమితి కన్వీనర్ మెరెడ్డి సురేందర్‌తో పాటు పలువురు సమితి సభ్యులు పాల్గొన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## మాజీ జెడ్పీటీసికి పితృ వియోగం

*గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త*

గూడూరు మాజీ జెడ్పీటీసి సభ్యుడు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు



కొడిదెల సంజయ్‌కుమార్ పితృ వియోగానికి గురయ్యారు. మండలలోని అతని స్వగ్రామమైన మదనాపురం గ్రామంలో అతని తండ్రి కొడిదెల రాములు శుక్రవారం ఉదయం మృతి చెందారు. కాగా పలువురు రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు, అడ్వకేట్లు రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కొడిదెల సంజయ్‌కుమార్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసారు.

## సనాతన శివాలయంలో శమీ పూజ

*గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త*

గూడూరులోని సనాతన శివాలయంలో దసరా పర్వదినం సందర్భంగా గురువారం శమీపూజ ఘనంగా నిర్వహించారు. దసరా పండుగవేళ జమ్మిచెట్టుకు ఉన్న ప్రాధాన్యత అందరికి తెలిసిందే. కాగా శివాలయ



ప్రాంగణంలో ఉన్న జమ్మిచెట్టు వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శమీ పూజ నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, కమిటీ ప్రతినిధులు గాదె సాగర్, సురేందర్‌రెడ్డి, సోమశేఖర్, విజయ్, యాదగిరి, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్, రమణ, శ్రీహరి, మహిపాల్, నర్సయ్య, సురేష్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని నాయకపల్లి గ్రామంలోని రామాలయ ప్రాంగణంలో కూడా గురువారం శమీ పూజ కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా దుర్గాదేవి నమిజ్జన వేడుక

*గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త*

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం అమ్మవారి విగ్రహాల నిమజ్జన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈనెల 22 నుండి గూడూరులోని శివాలయంతో పాటు సాయిబాబా మందిరంలో, నర్సంపేట రోడ్డులోని బేకరి పక్కన ఏర్పాటు చేసిన మండపాల్లో అదేవిధంగా మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు, నాయకపల్లి, తీగలవేణి గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రతిష్టించిన దుర్గామాతను పదకొండు రోజుల పాటు పదకొండు అవతారాల్లో పూజించి చివరి రోజైన శుక్రవారం ఉదయం నుండి ప్రత్యేక పూజలతో పాటు అమ్మవారికి ధరింపజేసిన వస్త్రాలను, పూజలకు ఉపయోగించిన కలశాలు, మణిమాలలను బహిరంగ వేలం వేయగా వాటిని దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. అనంతరం శుక్రవారం రాత్రి 9 గంటల తర్వాత దుర్గాదేవి విగ్రహాలను ప్రధాన వీధుల్లో ఘనంగా ఊరేగించి పాకాల వాగులో నిమజ్జనం చేసారు.



# మూలాలు మర్చిపోతే భవిష్యత్ ఉండదు

**- సనాతన ధర్మం శాశ్వతం**

**- దేశం, సర్వమతాలను ప్రతీ ఒక్కరూ గౌరవించాలి**

**- ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, భగవద్గీత ప్రచారకులు శ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీ**

**- దసరా రోజు అన్ని కుటుంబాలను ఒకేచోట కలపడం అభినందనీయం : జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్**

**- ములుగులో వైభవంగా రావణ వధ**



**ములుగు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** భారతీయ మూలాలను మర్చిపోతే భవిష్యత్



ఉండదని, యుగాలు మారినా సనాతన ధర్మం శాశ్వతమని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, భగవద్గీత ప్రచారకులు శ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీ అన్నారు. భారతదేశంతోపాటు సర్వమతాలను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. ధర్మజాగరణ ఉత్సవ సమితి అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఆధ్వర్యంలో విజయదశమిని పురస్కరించుకొని గురువారం నిర్వహించిన రావణాసురవధ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కూచిపూడి నృత్యాలు, జానపద గీతాలు, దేశభక్తి, సినీగీతాలు, మిమిక్రీతో ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా హాజరైన రాధామనోహర్ స్వామీజీ మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి, పది దుర్గునాలను మనలో నుంచి పారదోలడానికి రావణాసురవధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అధర్మంపై ధర్మం, అసత్యంపై సత్యం, తప్పు పై ఒప్పు విజయం సాధించిందన్నారు. సనాతన ధర్మంలో అందరూ బాగుండాలని కోరకుంటామని స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ, విజయదశమి లాంటి పండుగలు ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయన్నారు. దేశం కోసం, ధర్మం కోసం యువత పాటుపడాలని, దేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసేవారిని వదిలేదన్నారు. ప్రతీ ఒక్కరూ శారీరక, మానసిక, ఆర్థిక, ఆధ్మాత్మిక, సామాజిక, రాజకీయ ఎదుగుదల సాధించాలని పిలుపునిచ్చారు.

**– వందేళ్ల ఆర్ఎస్ఎస్**

ప్రపంచంలోనే భారతదేశాన్ని గొప్పస్థానంలో నిలబెట్టిన మహనీయులను నిర్మాణం చేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వందేళ్ల పండుగను జరుపుకుటోందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు లాల్ బహదూర్ శాస్త్రి, మహాత్మాగాంధీ, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు, చాకలి ఐలమ్మ, కొమురం భీం, రాణీ రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీ ్మబాయి, అబ్దుల్ కలాం, బిస్మిల్లా ఖాన్, తదితర నేతలు పుట్టిన దేశంలో మనం ఉన్నామని, వారి వలె మన చరిత్ర కూడా గొప్పగా చెప్పుకునే జీవించాలన్నారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని, విమర్శలు చేసే విదేశీయులకు భారత ఖ్యాతి, ఐక్యతను చాటాలని సూచించారు. భారతదేశంలో సెక్యులరిజం అనే పదం కేవలం ఒక వర్గానికి మాత్రమే అమలు అవుతోందని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ గడ్డపై రాముడిని చూసిన రామదాసు పుట్టిన గడ్డ పై మనం ఉన్నామన్నారు. యువత కాలక్షేపం



చేయకుండా దేశం కోసం, ధర్మం కోసం, సమాజం కోసం పాటుపడాలని, అందుకు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ భగవద్గీత చదవాలని, దాని ద్వారా పిల్లలు సంస్కారవంతులుగా తీర్చిదిద్దబడతారని, ధర్మాన్ని గౌరవించే ప్రతీ ఒక్కరిని మనం కూడా గౌరవించాల్సిందేనని రాధా మనోహర్ జీ స్పష్టం చేశారు.

**– వందలమందిని ఒక్కచోట చేర్చి పండుగ జరపడం విశేషం ములుగు సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్**

ములుగు జిల్లా కేంద్రంలో దసరా సందర్భంగా నిర్వహించిన రావణాసురవధ విశేషంగా ఆకట్టుకుందని, పండుగపూట ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేలాదిమంది కుటుంబాలను ఒకేచోట చేర్చి పండుగ జరుపుకోవడం సంతోషకరమని ములుగు కోర్టు సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్ అన్నారు. ధర్మం కోసం చేసే కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మంచి కోసం చేసే ప్రతీ పనిలో తాను పాలుపంచుకుంటానని పేర్కొన్నారు. ఈ సదర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు మల్లెపందిరి, నాగుపాము బుసలు కొట్టుట తదితర కార్యక్రమాలు అలరించాయి. అనంతరం శ్రీ రాధామనరోహర్ దాస్ స్వామీజీ, సీనియర్ సివిల్ జడ్జి తదితరులు రావణ బొమ్మకు నిప్పు పెట్టారు. ఈ కార్యక్రమంలో స్వాగత నిర్మాణ సమితి సభ్యులు కన్నోజు సునీల్ , చెలుమల్ల రాజేందర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్, సుంకరి రవీందర్, గంగిశెట్టి శ్రీనివాస్, పెట్టెం రాజు, ఇమ్మడి రమేష్, వాంకుడోతు జ్యోతి, కర్ర రాజేందర్ రెడ్డి, కొత్తపల్లి బాబురావు, కొమరవెల్లి హరినాథ్, గంద్రకోట రవీందర్, సానికొమ్ము వినీత్ రెడ్డి, తోకల నందన్, పెట్టెం రాజేందర్, ఎలగందుల మోహన్, రుద్రోజు ఆనందాచారి, రాము, సిరికొండ వెంకన్న, నల్లా దిలీప్, గౌతం, ఏర్ల వెంకన్న, బానోతు సందీప్ , కొండి రవీందర్, చల్లగొండ పద్మాకర్ రెడ్డి, బద్ధం సుదర్శన్ రెడ్డి, నూక శివ శంకర్, గంద్రత్ శ్రీధర్, సముద్రాల రఘు, సినీ గేయ రచయిత పూర్ణాచారి, ఉత్సవ కమిటీ సభ్యులు గందె రాజు, దిడ్డి రాజ్ కుమార్, అనుముల సురేష్, కొడిపాక మహేందర్, నూనె శ్రీనాథ్, సిద్దూ, బాషబోయిన మహేందర్, మేకల సంపత్, ఆర్.శివాజీ, చంటి, ఎ.శ్రీహరి, గణేష్ లాల్ , చంద్రారెడ్డి, కారుపోతుల తేజస్విని, గాదం దేవేందర్, గంద్ర కోట విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ లాల్బహదూర్ శాస్త్రి జయంతి

**అక్టోబర్ 3 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)**

భారతదేశం రెండో ప్రధానమంత్రి నిజాయితీకి నిదర్శనమైన స్వర్గీయ లాల్బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 2 వ,తేదీన కాజిపేట్ ఈ.ఎల్.ఎస్ రైల్వే క్వార్టర్స్ కూడలిలో గల లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి తెలంగాణ రైల్వే జె.ఎ.సి ఆధ్వర్యంలో శాస్త్రి విగ్రహానికి రంగులు వేయించి వారి విగ్రహానికి పూలమాలలు సమర్పించిన జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైల్వే జె.ఎ.సి ఛైర్మెన్ కొండ్ర నర్సింగారావు మాట్లాడుతూ.మన దేశ స్వాతంత్ర ఉద్యమంలో శాస్త్రి 9 సంవత్సరాలు జైలు జీవితం గడిపారని, నిరుపేద కుటుంబం





నుండి దేశ ప్రధానమంత్రి స్థాయికి ఎధిగారని నిస్వార్థ సేవతో నీతిగా పరిపాలించి ఒక స్వంత ఇళ్ళుకూడా నిర్మించుకోని ప్రధానమంత్రి గా నీతి నిజాయితికి మారుపేరుగా నిలిచారాని అన్నారు.రైల్వే జె.ఎ.సి కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ.భారతదేశ తొలి రైల్వే మంత్రివర్యులు గా కొనసాగుతున్న సమయంలో. మహబూబ్నగర్ జిల్లాలో రైలు ప్రమాదం జరుగగా.ప్రమాదానికి భాద్యత వహిస్తూ రైల్వే మంత్రిపదవికి రాజీనామా చేసి వారి హుందాతనాన్ని నిరూపించుకున్న మహనీయుడు, దేశానికి రక్షకుడు సైనికుడు అయితే.దేశ ప్రజలకు అన్నంపెట్టే వాడు రైతు కాబట్టి జై జవాన్,జై కిసాన్.నినాదాన్ని ఇచ్చారాని వారి స్ఫూర్తితో... దేశప్రజలు,యువత స్ఫూర్తిగా తీసుకోని నిజాయిగా నాపుచుకోవాలని అన్నారు. గుట్టపు సుధాకర్, ఏ.శ్రీనివాస్, పి.రమేష్, వి.నగేష్, ఎప్నేజర్ , కరుణాకర చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విజయదశమి వేడుకలు

## రావణ వధకు నిప్పంటించిన ఎస్సై

**చిట్యాల, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**



మండలం లో విజయదశమి వేడుకలను మండల ప్రజ లు గురువారం ఘనంగా జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మను కొన్ని గ్రామాలు వేరువేరుగా నిర్వహించు కున్నారు. గురువారం మండలంలోని 26 గ్రామపంచాయతీలలో ఒకే రోజు విజయదశమి వేడుకలు జరుపుకున్నారు. జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పత్తిని ప్రసాదాన్ని స్వీకరించి, అలాయి బలాయి తీసుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మండల కేంద్రంలో శ్రీరామ ఆలయ నిర్మాణ స్థలంలో, చింతలపల్లి లో ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో , వెంకట్ రావు పల్లి (సి) లో ఆంజనేయ స్వామి ఆలయ స్థలంలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇంతలపల్లి లో ఏర్పాటుచేసిన విజయదశమి వేడుకల్లో ఎస్ఐ శ్రావణ్ కుమార్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రావణ వధ కు నిప్పంటించి దగ్ధం చేశారు. చెడుపై విజయానికి చిహ్నంగా భావించే విజయదశమి వేడుకలను మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల కమిటీ చైర్మన్లు, సభ్యులు పాల్గొన్నారు.